విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :140 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 7 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


# ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు



- ఈనెల 15 నుంచి స్వయం ఏపీ బ్రాండ్ అమ్మకాలు
- డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలి
- స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు
- ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్రపతి
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

అమరావతి

డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఇందుకు గ్రామం నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, నాణ్యతాప్రమాణాలు, ఆధునిక ప్యాకేజింగ్, ఈ-కామర్స్, సిగ్నేచర్ స్టోర్లు, మార్కెటింగ్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ నెల 15 నుంచి విజయవాడలో నిర్వహించనున్న జాతీయ సరస్ వివరాలు 2లో..



## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు

- మోదీని ప్రశంసించిన కేబినెట్
- కీలక ప్రతిపాదనలకు ఆమోదం
- 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళు_న్నారని ప్రశంస
- మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసిన కేబినెట్
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

# ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

- రూ.13 కోట్లతో 6 నగరవనాలు అభివృద్ధి
- రాష్ట్రంలో 6 నూతన నగర వనాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్
- ప్రజలు ప్రకృతికి దగ్గరైతే ఆరోగ్యం కూడా దగ్గరవుతుంది



అమరావతి

ప్రకృతి మనకు ఇచ్చిన అటవి సంపదను కాపాడుకునేలా, రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 6 నూతన నగరవనాలను మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వర్చువల్?గా ప్రారంభించారు. ఇప్పటివరకు 25 నగర వనాలు రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి, మంచి ఆరోగ్యాన్ని అందించడంలో నగర వనాలు ఉపకరిస్తాయన్నారు. ఎకో టూరిజం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పని చేస్తోందని పవన్ అన్నారు. నల్లమల నుంచి వివరాలు 2లో..

# 'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ



- ఏపీలో 'స్త్రీశక్తి' స్కీమ్ మరో రికార్డ్
- 100 కోట్లు దాటిన ఉచిత ప్రయాణాలు
- రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం విజయవంతంగా అమలవుతోంది
- గతేడాది ఆగస్ట్ 15న దీన్ని ప్రారంభించారు
- తాజాగా 100 కోట్లకు పైగా మహిళా ఉచిత ప్రయాణాలు దాటి సరికొత్త మైలురాయిని చేరుకుంది.

## విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

- ఈసీ కార్యాలయం ముట్టడికి ఇండీ కూటమి ఎంపీల పిలుపు
- పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా బంద్
- పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ
- సేవ్ డెమోక్రసీ పేరుతో దిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ
- సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు- రాహుల్, ప్రియాంక అరెస్ట్





## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు
- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

# స్థానిక సమరానికి కూటమి సిద్ధం

- సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- స్థానాల సర్దుబాటుపై చర్చ
- స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు.
- రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు-పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం.
- సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ



అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ఆశిస్తున్న స్థానాల జాబితాను ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేసినట్లు సమాచారం. స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ కూటమి సమన్వయానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కీలక అడుగు వేశారు. సీట్ల సర్దుబాటు నుంచి బీసీ రిజర్వేషన్ల వరకు మూడు పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయి బలాబలాలపై ఇద్దరు నేతలు దాదాపు రెండు గంటల పాటు వన్ టు వన్‌గా చర్చించారు. ఈ భేటీకి కొనసాగింపుగా రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలకు రంగం సిద్ధమవుతోంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే కూటమి వ్యూహం, స్థానాల పంపకం, సమన్వయ యంత్రాంగాన్ని ఒక కొలిక్కి తీసుకురావడమే లక్ష్యంగా ఇద్దరి అధినేతల భేటీ సాగింది. స్థానిక సమరానికి కూటమి సిద్ధమవుతున్న వేళ అమరావతిలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల అంతర్గత భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. తమ నివాసానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఎదురెళ్లి స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి వివరాలు 2లో..

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్?

# 'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ




ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడం సహా మహిళల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకాన్ని గతేడాది ఆగస్ట్ 15న అమల్లోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా అతివలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయొచ్చు. పక్క ఊరో, తాలుకా కేంద్రమో జిల్లా కేంద్రానికో కాదు. రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు. ఎప్పుడైనా బస్సు ఎక్కొచ్చు. పేద, పెద్ద అనే తేడా లేదు. గుర్తింపు కార్డు చూపిస్తే చాలు. పైసా చెల్లించాల్సిన పనిలేదు. తద్వారా మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందుతూ కుటుంబ అవసరాలు తీర్చుకుంటున్నారు.

దీంతో ఈ పథకం సూపర్ డూపర్ హిట్ అయింది. ఫలితంగా కోట్లాది మంది మహిళల మనసులను స్త్రీ శక్తి పథకం చూరగొంటోంది. తద్వారా ఐదేళ్లుగా బోసిపోయిన బస్టాండ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. వెలవెలబోయిన బస్సులు కళకళలాడుతున్నాయి. ఎటు చూసినా మహిళా ప్రయాణికులే. వందలు, వేలు కాదు. లక్షల్లో ప్రయాణికులు పోటెత్తుతున్నారు. కుటుంబ సమేతంగా బస్టాండ్ల బాట పడుతున్నారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు కిటకటలాడుతున్నాయి. నాడు మొదలైన రద్దీ నేటికీ కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలిస్తూ పథకాన్ని పరుగులు పెట్టిస్తోంది.

100 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు

తాజాగా స్త్రీశక్తి పథకం మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలను మహిళలు వినియోగించుకున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. ఈ ప్రయాణాలతో అతివలకు రూ.3500 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందని చెప్పారు. ఏపీలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిన మొత్తం రూ.2160 కోట్లని కొనకళ్ల నారాయరావు వెల్లడించారు.

మరోవైపు స్త్రీశక్తి పథకం ప్రారంభానికి ముందు ఆర్టీసీ బస్సుల్లోఆక్యుపెన్సీ రేషియో 60 శాతం దాటేది కాదు. ఇప్పుడు ఏకంగా 92 శాతానికి పెరిగింది. ప్రైవేట్ వాహనాలు, సొంత వాహనాల్లో వ్యయ ప్రయాసలతో ప్రయాణించే మహిళలంతా వాటిని పక్కన పెట్టి ఆర్టీసీ బస్సెక్కుతున్నారు. ప్రస్తుతం బస్సుల్లో 63 శాతం సీట్లలో అతివలు ప్రయాణిస్తుండగా 37 శాతం పురుషులు ప్రయాణిస్తున్నారు. దీనివల్ల ఆర్టీసీ లాభాల పట్టింది. అంతేకాక రాష్ట్రంలో ప్రైవేట్, వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గుముఖం పట్టింది. ఫలితంగా కాలుష్యం, రహదారి ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతోంది.

స్త్రీశక్తి పథకానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. ఇందుకోసం ఆ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆర్టీసీకి ఎక్కడా నిధుల సమస్య రాకుండా శ్రద్ధ తీసుకుంది. సంస్థ పడే భారాన్ని తానే భరిస్తోంది. ముందుగానే నిధులు మంజూరు చేస్తోంది. బస్సుల కొనుగోలు సహా నిర్వహణకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సర్కార్ నిధులు అందుబాటులో ఉంచింది. ఫలితంగా గత ప్రభుత్వ నిరంకుశ విధానాలతో కునారిల్లిన ఆర్టీసీకి శక్తినిచ్చింది. దూరమైన కోట్లాది ప్రయాణికులను దగ్గర చేసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. మరిన్ని బస్సులు పెంచడం సహా సదుపాయాలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటోంది.

వంద కోట్ల మైలురాయిపై సీఎం స్పందన : స్త్రీశక్తి ద్వారా బస్సుల్లో ప్రయాణించే మహిళల ఉచిత ప్రయాణాలు వంద కోట్ల మైలురాయిని చేరుకుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్సుల్లో ప్రయాణించే మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రోజుకు 24 లక్షల మంది అతివలు ఉచిత బస్సును వినియోగించుకుంటున్నారని చెప్పారు. ఈ పథకం రాష్ట్ర మహిళల జీవితాల్లో భాగమైందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా చంద్రబాబు పోస్ట్ చేశారు.

'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ లభిస్తోంది. వందకోట్ల ఉచిత ప్రయాణాల పూర్తికావడం చారిత్రాత్మక మైలురాయి. మహిళలపై ఆర్థిక భారం తగ్గించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఈ పథకం మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనం. ఈ విజయానికి కృషి చేస్తున్న ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు. దీనిని మరింత మెరుగ్గా అమలుచేసి, అతివలకు మెరుగైన సేవలు అందిస్తామని' రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి తెలిపారు.

# కొత్తగా పెన్షన్లకు 14 లక్షల దరఖాస్తులు

# ఆరంచెల తనిఖీ, డిజిటల్ ఫిల్టరేషన్



**విజయవాడ :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పెంపుతో పాటు కొత్త పింఛన్ల మంజూరు అంశం అధికార కూటమి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. ప్రభుత్వం కొత్త దరఖాస్తులను ఆహ్వానించడంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 13.65 లక్షల కంటే ఎక్కువ అప్లికేషన్లు వచ్చి పడ్డాయి. నెలకు ప్రాథమిక పింఛను మొత్తాన్నే రూ. 4,000కు పెంచడంతో, ప్రభుత్వ ఖజానాపై ఇప్పటికే ప్రతినెలా రూ. 2,700 కోట్లకు పైగా భారం పడుతోంది. ఈ నేపథ్యంలో దాదాపు 14 లక్షలకు పైగా వచ్చిన కొత్త దరఖాస్తులన్నింటికీ ఆమోదం తెలిపి పింఛన్లు ఇవ్వడం అనేది నిధుల కొరతతో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఏమాత్రం సాధ్యంకాని పని.మరోవైపు, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనర్హులకు భారీగా పింఛన్లు ఇచ్చారనే విమర్శలు ఉన్నప్పటికీ, వాటిని తొలగిస్తే రాజకీయంగా తీవ్ర వ్యతిరేకత వస్తుందనే భయం ప్రభుత్వంలో కనిపిస్తోంది. లక్షలాది మంది పాత లబ్ధిదారుల పింఛన్లను ఒకేసారి రద్దు చేస్తే, లబ్ధిదారులు వీధిలోకి రావడం, ప్రతిపక్షాలు దానిని ప్రధాన రాజకీయ అస్త్రంగా మార్చుకోవడం ఖాయం. అందువల్ల పాత లబ్ధిదారుల విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది. ఫలితంగా అనర్హుల పింఛన్లు కొసాగుతుండటం క్షేత్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.ఈ పరిస్థితి అధికార పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. గతంలో ప్రత్యర్థి పార్టీకి మద్దతుగా ఉన్నవారికి పింఛన్లు అందుతున్నాయి.. ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడిన మాకు, మా సానుభూతిపరులకు కొత్త పింఛన్లు రాకపోతే మేమేం చేయాలి? అని కూటమి కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. తమకు దక్కాల్సిన న్యాయం జరగకపోతే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి సహకరించడం కష్టమని కిందిస్థాయి నాయకులు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామం శ్రేణులను ఏకం చేయడంలో స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లకు పెద్ద సమస్యగా పరిణమించింది.

ఈ సంక్లిష్ట సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ఆరంచెల తనిఖీ, డిజిటల్ ఫిల్టరేషన్ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలనలో దాదాపు 1.42 లక్షల దరఖాస్తులను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల స్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయనే కారణంతో పక్కన పెట్టారు. భూమి పరిమితి, విద్యుత్ వాడకం, ఆదాయ పన్ను, నాలుగు చక్రాల వాహనాలు వంటి సాంకేతిక ప్రామాణికాలను కఠినతరం చేసి.. అర్హత లేని వారి దరఖాస్తులను సాంకేతిక కారణాలతో తిరస్కరించడం ద్వారా రాజకీయ కక్ష సాధింపు కాదు, నిబంధనల ప్రకారమే జరిగింది అని చెప్పే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందిఅంతేకాకుండా, ఒకే విడతలో అందరికీ పింఛన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి, దశలవారీగా మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి విడతలో అత్యంత పేదలు, దివ్యాంగులు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చి, మిగిలిన వారి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం ద్వారా తాత్కాలికంగా ఉపశమనం పొందాలని చూస్తోంది. అలాగే, పాత పింఛన్లలో తీవ్రమైన బోగస్, రీ-వెరిఫికేషన్‌లో తేలిన కొన్ని స్పష్టమైన అనర్హతల ఆధారంగా మాత్రమే తొలగింపులు చేపట్టి, ఆ ఖాళీలలో క్రమంగా కొత్త కార్యకర్తలు లేదా నిజమైన అర్హులను భర్తీ చేసే మార్గాన్ని అనుసరించే అవకాశం ఉంది. కొత్త పింఛన్ల అంశం ప్రభుత్వానికి ఒక వైపు ఆర్థిక భారాన్ని, మరోవైపు స్వపక్ష కార్యకర్తల ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది. సాంకేతిక కారణాలతో ఫిల్టర్ చేయడం వల్ల తాత్కాలికంగా సమర్థించుకున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న నిజమైన అర్హులు, పార్టీ కార్యకర్తలను సంతృప్తి పరచడం కూటమి నాయకత్వానికి పెద్ద పరీక్షే. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ 'పింఛన్ల చిక్కుముడి'ని ప్రభుత్వం ఎలా విప్పుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# అమరావతికి 17 ఇంటర్ ఛేంజ్ లు

**నెల్లూరు :** అమరావతి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే నగరం భవిష్యత్తును ముందుగానే గురించి ఏకంగా 17 చోట్ల ఇంటర్ చేంజ్ లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా 189.93 కిలోమీటర్ల మేర ఆరు వరసలతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. మొత్తంగా యాక్సిస్ కంట్రోల్ ఓ ఆర్ ఆర్ లోకి వాహనాలు ప్రవేశించాలి అంటే. . అందులో నుంచి బయటికి రావాలంటే సరే ఇంటర్ చేంజ్ ల వద్ద మాత్రమే అవకాశం ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు 6 జాతీయ రహదారులను క్రాస్ చేస్తుంది. వీటిలో 8 చోట్ల డబుల్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ లు నిర్మిస్తున్నారు. రాష్ట్ర.. జిల్లా రోడ్లను క్రాస్ చేసే ప్రాంతాలలో సింగిల్ ఇంటర్ చేంజ్.. 8 రోటరీ ఇంటర్ చేంజ్ లు నిర్మించబోతున్నారు.గతంలో 19 ప్రాంతాలలో ఇంటర్ చేంజ్ లు నిర్మించాలని అనుకున్నారు. ప్రాజెక్టు ఖర్చు మొత్తం 38,450 కోట్లు ఉండడంతో.. దీనిని తగ్గించాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో.. మళ్లీ మార్పులు చేశారు.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు మాత్రమే సర్వీస్ రోడ్లు నిర్మిస్తారు. బయటి వైపు సర్వీస్ రోడ్ల ప్రతిపాదనను పూర్తిగా తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు అలాగే ఔటర్ రింగ్ రోడ్ లో తెనాలి సమీప నుంచి చెన్నై, కోల్కతా హైవేలో కాజా వరకు దాదాపు 17.5 కిలోమీటర్ల మేర ఆరు వరుసలలో అనుసంధాన రహదారి నిర్మాణాన్ని కూడా పక్కన పెట్టారు. ఫలితంగా రెండు ఇంటర్ చేంజ్ లు తొలగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనివల్ల ఇంటర్ చేంజ్ ల సంఖ్య 17 కు తగ్గింది. మొత్తానికి ప్రాజెక్టు



ఖర్చు కూడా 30, 491 కోట్లకు పరిమితమైంది.

## స్థానిక సమరానికి కూటమి సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు పవన్ కల్యాణ్ వాహనం వరకూ వెళ్లి వీడ్కోలు పలికారు. పవన్‌కు అల్పాహార విందు ఇచ్చిన చంద్రబాబు దాదాపు 2 గంటల పాటు వివిధ అంశాలు చర్చించారు.
ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు. ఆ చర్చలను రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు-పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో ఎవరు ఎక్కడ పోటీ చేయాలన్న అంశంతో పాటు సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన పరిణామాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం. 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. అక్టోబర్ 9న సుప్రీంకోర్టులో తదుపరి విచారణ జరగనుంది. దీంతో రిజర్వేషన్ల తుది రూపు స్థానిక ఎన్నికల సీట్ల కసరత్తుపైనా ప్రభావం చూపే అంశంగా అధినేత ల భేటీ మారింది. జనసేన ఆశిస్తున్న స్థానాలపై ఇద్దరి అధినేతల మధ్య కీలక చర్చ జరిగినట్లు రెండు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల సమన్వయ కమిటీ సమావేశంలో పవన్‌కల్యాణ్ ఆశిస్తున్న స్థానాల జాబితాను త్వరలో ఖరారు చేసి అందిస్తామని జనసేన నేతలు చెప్పినశీదున తాజా భేటీలో ఆ జాబితా చంద్రబాబుకు అందించి ఉండవచ్చని నేతలు భావిస్తున్నారు. అయితే రిజర్వేషన్లు ఇంకా ఖరారు కానందున తుది సీట్ల కేటాయింపుపై నిర్ణయం వాటి ప్రక్రియ పూర్తయ్యాకే తీసుకునే అవకాశం ఉంది. పవన్‌కల్యాణ్‌తో భేటీ అనంతరం చంద్రబాబు టీడీపీ సమన్వయ కమిటీ నేతలు పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు ఇతర నేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో జరిగిన సమావేశాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల మధ్య జరిగిన చర్చల సారాంశాన్ని నేతలు చంద్రబాబుకు వివరించారు. మున్సిపల్ సీట్ల పంపకంపైనా మూడు పార్టీల మధ్య భిన్నమైన ప్రతిపాదనలు తెరపైకి వచ్చినట్లు సమాచారం. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు 50 శాతం కార్పొరేటర్ స్థానాలు ఇవ్వాలన్నది జనసేన ప్రతిపాదనగా నేతలు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సమన్వయంతో పనిచేస్తే స్థానిక పాలనలో సమన్వయం మరింత సులభమవుతుందన్నది జనసేన వాదనగా వివరించారు. బీజేపీ ఆలోచన మరోలా ఉందని నేతలు వివరించినట్లు సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే ఉన్నచోట ఆ పార్టీకి నాయకత్వం ఇప్పటికే ఉన్నందున అలాంటి చోట కాకుండా ఇతర ప్రాంతాల్లో చైర్మన్, కార్పొరేటర్ స్థానాలు కేటాయిస్తే స్థానికంగా పార్టీ నాయకత్వాన్ని విస్తరించుకునే అవకాశం ఉంటుందన్నది బీజేపీ ప్రతిపాదనగా వివరించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకం కేవలం లెక్కల వ్యవహారం కాకుండా మూడు పార్టీల భవిష్యత్ స్థానిక రాజకీయ విస్తరణకు సంబంధించిన అంశంగానూ మారింది.

ఇవాళ, రేపు రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించుకునేందుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత అభ్యర్థుల ఎంపిక, సీట్ల పంపకం, పోటీ చేసే స్థానాలపై తుది నిర్ణయం తీసుకునేలా కసరత్తు సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో గత సార్వత్రిక ఎన్నికల కంటే మెరుగైన ఓట్ల శాతం సాధించేలా పని చేయాలని చంద్రబాబు కూటమి నేతలకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని అంతర్గత విభేదాలకు తావులేకుండా అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేలా పని చేయాలని స్పష్టం చేశారు. మొత్తంగా బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు పరిణామాలు, మూడు పార్టీల మధ్య స్థానాల సర్దుబాటు, క్షేత్రస్థాయి సమన్వయం వంటి మూడు అంశాల చుట్టూనే కూటమి స్థానిక ఎన్నికల వ్యూహం తిరుగుతోంది.

## ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

-మొదటిపేజీ తరువాయి

మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంతం నుంచి కోటప్పకొండ వరకు అన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కెనోపీ వాక్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా గిరిజనుల జీవన విధానంలో మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు. "ప్రకృతి మనకు ఇచ్చిన అటవీ సంపదను కాపాడుకోవాలి. రాష్ట్రంలో 25 నగర వనాలు ఇప్పటి వరకూ ఏర్పాటు చేశాం. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాం. 6 నగర వనాలను రూ.13 కోట్లతో అభివృద్ధి చేశాం" ప్రజలను ప్రకృతికి మరింత చేరువ చేయడంతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో నగరవనాలు కీలకంగా నిలుస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరవనాల్లో వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, జిమ్ పరికరాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రకృతికి దగ్గరయితే ఆరోగ్యం కూడా దగ్గరవుతుందన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కనోపీ వాక్ గురించి వివరించారు. దీనివల్ల గిరిజనుల జీవన విధానంలో మంచి మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు.

పుస్తకాలు ఆవిష్కరణ: అటవీశాఖ రూపొందించిన 'వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ ద నల్లమల ఫారెస్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్', 'ట్రీ ట్రాన్స్‌లోకేషన్ మాన్యువల్' పుస్తకాలను పవన్ ఆవిష్కరించారు. అటవీ, పర్యావరణ శాఖకు వచ్చిన స్వచ్ఛ అవార్డులను అధికారులు పవన్?కు అందజేశారు. ఏపీ అటవీ అభివృద్ధి సంస్థకు 'ఈకోలిప్టస్ పల్ప్‌వుడ్ ప్లాంటేషన్' విభాగంలో లభించిన ప్రమాణ్ సర్టిఫికెట్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా అటవీశాఖ అధికారులు అందుకున్నారు. ప్రకృతిని భావితరాలకు బహుమతిగా అందించేందుకు ప్రజలు కూడా తమవంతు సహకరించాలని పవన్ కోరారు.

## ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు

-మొదటిపేజీ తరువాయి

మేళాను విజయవంతం చేయాలని ఆదేశించారు. సెర్ప్, మెప్మా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి కోరుకునే మహిళలు ఫ్రాంచైజీలు ప్రారంభించినా ప్రోత్సహించాలని చెప్పారు. సంపద సృష్టికి ఉన్న అవకాశాలను గుర్తించి వ్యాపారాలుగా మలిచేలా మహిళలకు శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సరస్ మేళాకు దేశం నలుమూలల నుంచి వచ్చే స్వయం సహాయక సంఘాలు 600 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 15న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఇదే రోజు నుంచి సిగ్నేచర్ స్టోర్లు, ఫ్లిప్‌కార్ట్‌లో 'స్వయం ఏపీ' బ్రాండ్‌తో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా ఎంపీలనుఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని సీఎం ఆదేశించారు. మహిళా సాధికారతకు వేదికగా సరస్ మేళాను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

**మహిళలకు 4,800 కోట్ల రుణాలు**

ఐదు లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఐదు అంశాల ఆధారంగా కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ అనుసంధానం, ఆర్థిక వనరులు, శిక్షణ, నాణ్యత ప్రమాణాలతో పాటు వ్యాపార అవకాశాల గుర్తింపుపై దృష్టి పెట్టామన్నారు. మహిళలకు 68,585 కోట్ల రుణాలతో ఆర్థిక మద్దతు అందించే ప్రణాళికను అధికారులు వివరించారు. కెపాసిటీ బిల్డింగ్, వ్యాపార నిర్వహణపై ప్రముఖ సంస్థలతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. 60కి పైగా సంస్థల భాగస్వామ్యంతో సమగ్ర పారిశ్రామిక ప్రణాళిక రూపొందించామన్నారు. ఇప్పటికే విజయవంతమైన మహిళా వ్యాపారులను కొత్తగా వ్యాపారంలోకి వచ్చే వారికి మెంటర్లుగా అనుసంధానం చేస్తామన్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఔత్సాహిక మహిళలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఐఐఎం విశాఖపట్నం, సెంచూరియన్ యూనివర్సిటీ వంటి సంస్థల సహకారంతో మెంటార్‌షిప్, మార్కెట్, రుణాలు, వనరులు, వ్యాపార నైపుణ్యాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు అందించినట్లు అధికారులు తెలిపారు. బ్యాంక్ లింకేజీలోనూ స్వయం సహాయక సంఘాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్రంలో కోటికి పైగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడితే కోటి కుటుంబాలకు పైగా ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. వ్యాపారంలో విజయం సాధించిన మహిళలకు గుర్తింపు వచ్చేలా ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.

# తీరు మార్చుకోకుంటే మీ సంగతి తేలుస్తాం.

- జగన్ కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరిక.
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు.
- అది చూసి ఓర్వలేక పోతున్న జగన్.
- సొంత పార్టీ నాయకులనే పొట్టన పెట్టుకునె సంస్కృతి గొడ్డలి పార్టీది.
- శాంతి భద్రతల విఘాతానికి, అభివృద్ధిని అడ్డుకోవాలని కుట్రలు.
- సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోనున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్.
- చంద్రబాబు స్ఫూర్తితో సొంత నిధులతో పేదల కడుపు నింపు తున్నాను.
- పెనుకొండలో సొంత నిధులతో వెయ్యి రోజుల పాటు అన్న క్యాంటీన్ నిర్వహించా.
- ఇపుడు గోరంట్లలో పేదల కడుపు నింపుతున్నాను మంత్రి సవిత.
- సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే రాజుతో కలిసి ప్రారంభించిన మంత్రి.



**గోరంట్ల, పెన్ సత్తా, అక్టోబర్ 06:** రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అభివృద్ధిని అడ్డుకున్నా చూస్తూ ఊరుకోబోమని సరైన సమయంలో మీ సంగతి తేలుస్తామని జగన్ కు, వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడు గుర్రాల్లా కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, సీఎం చంద్రబాబు పేదల కడుపు నింపుతున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో గతంలో పెనుకొండలో, ఇప్పుడు గోరంట్ల లో కేంద్రంలో తన సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కేంద్రంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో కలిసి మంత్రి సవిత అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానుద్దేశించి ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు, కార్మికులకు రూ.5 లకే రుచికర మైన, నాణ్య మైన భోజనం, అల్పాహారం అందించాలన్న లక్ష్యంతో 2018 లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం రుచికర మైన భోజనాన్ని అందిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు పేదల కడుపు నింపితే, తరవాత వచ్చిన జగన్ వారి పొట్ట కొట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ రంగులు, ప్రభుత్వ పథకాలకు తన పేరు, తన తండ్రి పేరు పెట్టుకున్న జగన్ అన్న క్యాంటీన్లకు కూడా తనకు నచ్చిన పేరు పెట్టుకొని నడిపించాల్సిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. వాటి ద్వారా కోట్లాది మంది రూ.5 లకే తమ కడుపు నింపుకుంటున్నారన్నారు.

**సొంత నిధులతో పేదల కడుపు నింపుతున్నా...**

2019 తరువాత అధికారం లోకి వచ్చిన జగన్ అన్న క్యాంటీన్లు నిలిపివేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు సూచనల మేరకు పెనుకొండ పట్టణం లో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేశామన్నారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆ అన్న క్యాంటీన్ ను అడ్డుకోవాలని కుట్ర పన్నిందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పెనుకొండలో అన్న క్యాంటీన్ మూయలేదన్నారు. రోజుకు 400 మంది చొప్పున వెయ్యి రోజుల పాటు అన్న క్యాంటీన్ ను నిర్వహించానన్నారు. ఇప్పుడు గోరంట్లలో పేదలకు కడుపు నింపాలన్న ఉద్దేశంతో సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**తీరు మార్చుకోకుంటే ఖబడ్దార్ జగన్:**

సూపర్ సిక్స్ సహా ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తోందని మంత్రి సవిత తెలిపారు. ముఖ్యంగా రాయలసీమను అన్ని రంగాల్లో ముందు నిలిపేలా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పై జగన్ గాని, గొడ్డలి పార్టీ నాయకులు గాని చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అభివృద్ధిని అడ్డుకున్నా చూస్తూ ఊరుకోబోమని ఖబడ్దార్ అని హెచ్చరించారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జగన్, గొడ్డలి పార్టీ నాయకుల సంగతి తేలుస్తారని స్పష్టం చేశారు. సొంత పార్టీ కార్యకర్తలను, నాయకులను పొట్టనపెట్టుకున్న పార్టీ గొడ్డలి పార్టీ సంస్కృతి అని మంత్రి సవిత మండి పడ్డారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, పెనుకొండ అన్నపూర్ణగా మంత్రి సవిత పేరుగాంచారని కొనియాడారు. అంతకు ముందు అన్న క్యాంటీన్ ప్రారంభానికి విచ్చేసిన మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు లకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గోరంట్ల బస్టాండ్ నుంచి అన్న క్యాంటీన్ వరకూ సాగిన రెండు కిలో మీటర్ల ర్యాలీలో మంత్రి సవితకు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు గజ మాలలతో బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, పలువురు డైరెక్టర్లు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలి.



జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 06:** ప్రజల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (బ్యాంకర్ల సమావేశం) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా గత సమావేశంలో జరిగిన అంశాలను, వాటి ఫలితాలను ఎల్డిఎమ్ జగదీశ్వర రావు అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆర్థిక అభ్యున్నతి కోసం చేస్తున్న పథకాలకు అనుగుణంగా ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. విద్యా రుణాలు, ఎం ఎస్ ఎం ఈ లకు, పి ఎం సూర్య ఘర్ పథకాలకు, వ్యవసాయ రుణాలు, ఇన్వెస్ట్మెంట్ క్రెడిట్ కింద విరివిగా రుణాలు అందించాలని బ్యాంకర్లకు సూచించారు. రుణాలు అందించడంలో అన్ని బ్యాంకులు లక్ష్యాలు సాధించాలన్నారు. సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి రుణాల మంజూరులో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య రుణాల పట్ల విద్యార్థులలో అవగాహన కలిగించి ప్రోత్సహించాలన్నారు. పి ఎం సూర్య ఘర్ రుణాలను పెంచాలని, తద్వారా సోలార్ విద్యుత్ వినియోగం పట్ల ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయ రుణాల మంజూరు రెన్యువల్ సమయాలలో రీ- సర్వే వలన ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులతో చర్చించి పరిష్కరించు కోవాలన్నారు.

ఈ సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ మాధురి తోలేనా (కన్వీనర్ డీసీసీ, డిలీర్స్)లీడ్ బ్యాంకు మేనేజర్ జగదీశ్వర రావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి, పలు బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని నూకాంబిక దేవాలయంలో వరుణ యాగం.

యాగం లో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే లు కొణతాల, సుందరపు, పలు చైర్మన్.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 06:** వరదలు లేదా కరువు రహితంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ వరుణ యాగం నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం ఉదయం ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో, వరుణ యాగం, వరుణ జపం ఘనంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన వరుణయాగంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతబాబు, డిసియంఎస్ చైర్మన్ బాలాజి, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, ఆలయ చైర్మన్ పీలా నాగశ్రీను, ఈఓ యాళ్ల శ్రీధర్, జోనల్ కమిషనర్ చక్రవర్తి, దేవదాయ శాఖ అధికారులు, వేద పండితులు తదితరులు పాల్గొని, జిల్లా కలెక్టర్ తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, అధికారులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండోమెంట్స్ కమీషనర్ ఆదేశాల మేరకు, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు, ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ వరుణ యాగం ఘనంగా ఈ యాగాన్ని చేపట్టామని పేర్కొన్నారు. జిల్లాలో సకాలంలో వర్షాలు కురిసి నీటి వనరులు నిండాలని, పంటలకు అనుకూల మైన వాతావరణం ఏర్పడి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ వరుణ దేవుడిని ప్రార్థిస్తూ వరుణ యాగం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ వరుణ యాగం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిందని పేర్కొన్నారు. శాసనసభ్యులు కొనణతా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు, ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, ఆకాంక్షిస్తూ యాగం చేపట్టినట్లు తెలిపారు. వేద పండితుల ఆధ్వర్యంలో "గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షా సంకల్పం, అగ్ని ప్రతిష్ఠ, వరుణజపం, వరుణ యాగం, సహస్రఘటాభిషేకం, పూర్ణాహుతి" కార్యక్రమాలు నిర్వహించారు.

## పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసిన గంటా.





**పద్మనాభం, పెన్ సత్తా, అక్టోబర్ 06:** మండలం లోని గంధవరం, అనంతవరం, కొవ్వాడ గ్రామాల రైతులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 13 రకాల భద్రత ప్రమాణాలతో పాస్ పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. మండలంలో 3,252 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. వివాదాలకు తావు లేని విధంగా రైతుల ఆమోదం తోనే పాస్ పుస్తకాలను జారీ చేయడం సహా లోపాలను సరి చేస్తున్నామని వివరించారు. ఇనాం భూముల సమస్యకు తొందర్లోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ హయంలో జగన్ మోహన్ రెడ్డి స్వలాభంతో రెవిన్యూ వ్యవస్థను అస్తవ్యస్తంగా చేశారని విమర్శించారు. అనంతరం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శైలజ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, రామరాజు, కురుమిన లీలావతి, కాళ్ల సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా పూర్తయిన వరుణ జపాలు, సహస్ర ఘట్టాభిషేక పూజలు.

- సింహాచలం త్రిపురాంతక స్వామి ఆలయంలో పాల్గొన్న ఈవో దంపతులు.



**సింహాచలం, పెన్ సత్తా, అక్టోబర్ 06:**రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను నివారించి, సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలతో లోకమంతా సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థాన ఉపాలయ మైన త్రిపురాంతక స్వామి దేవాలయం (శివాలయం) నందు నిర్వహించిన వరుణ జపాలు, సహస్ర ఘట్టాభిషేక పూజా క్రతువులు మంగళవారంతో అత్యంత భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా ముగిశాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన దేవాలయాలలో వరుణ జపం, వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకాలు నిర్వహించాలని ఆదేశించిన సంగతి విదితమే. ఇందులో భాగంగా సింహాచల దేవస్థానం ఆధ్వర్యంలో అక్టోబర్ 4 వ తేదీ ఆదివారం నుండి అక్టోబర్ 6 వ తేదీ మంగళవారం వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మూడవ రోజు (06.10.2026): ఉదయం గణపతి పూజ, గవ్యాన్త పూజల అనంతరం శివాలయంలో సహస్ర ఘటాభిషేకం, నిత్య హోమములు, పూర్ణాహుతి నివేదనలతో క్రతువును సంపూర్ణంగా పూర్తి చేసి అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నివారణకు, లోక కళ్యాణార్థం స్వామి, అమ్మవారి అనుగ్రహం కోసం నిర్వహించిన ఈ వరుణ జపాలు, శాస్త్రోక్త పూజా క్రతువుల సత్ఫలితంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురవడం ప్రారంభ మైంది. నిన్న కాక మొన్న కూడా మంచి వర్షం కురవడం శుభపరిణామం అన్నారు. రాబోయే రోజుల్లోనూ దైవానుగ్రహంతో వర్షాభావ పరిస్థితులు సంపూర్ణంగా తొలగిపోయి, విశాఖపట్నం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లి, నేలంతా సస్యశ్యామలం కావాలని శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి ని, త్రిపురాంతక స్వామి ని ప్రార్థిద్దామని తెలిపారు.

## రాష్ట్ర మంతా వరుణ భగవానుని అనుగ్రహంతో వర్షాలు కురిసి సుభిక్షంగా మారాలి.

మందేశ్వర స్వామి ఆలయంలో వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**కొత్తపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 06:** మందపల్లి గ్రామంలో నవగ్రహాల్లో అత్యంత శక్తివంత మైన శనైశ్చర స్వామి ప్రతిష్టించిన పవిత్ర మైన మందేశ్వర స్వామి సన్నిధిలో వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు. మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వరుణయాగంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో దేశమంతా తీవ్రమైన కరువు ఏర్పడిన ప్రస్తుత తరుణంలో అష్టదిక్పాలకుల్లో పశ్చిమ దిక్కుకు అధిపతి అయిన వరుణుడి కరుణ కోరుతూ, వర్షాలు కురవాలని కోరుకుంటూ, పదివేల సార్లు వేద శ్లోకాలు పఠించడం, సహస్ర ఘటాభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. పూర్వకాలంలో వానలు కురవని దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పుడు రాజులు, ఋషులు వరుణయాగం చేసేవారని, యాగ ఫలితంగా వర్షాలు కురిసేవని తెలిపారు. ఈ వరుణ యాగంతో మన ప్రాంత మంతా వర్షాలు చక్కగా కురవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ యాగంతో తప్పకుండా వరుణదేవుడు అనుగ్రహిస్తాడని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## రామభద్రస్వామి ఆలయంలో వరుణ యాగం నిర్వహించిన మంత్రి సవిత.



**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 06:** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పెనుకొండ రామభద్ర స్వామి ఆలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా వరుణ యాగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. హిందూ ధర్మం, సంప్రదాయాల పరి రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆలయాల అభివృద్ధి, పరి రక్షణతో పాటు అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సాగునీటి ప్రాజెక్టులు, నీటి భద్రత పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి పేర్కొన్నారు. రైతులకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తున్నామని తెలిపారు. వరుణ యాగంలో పూజారులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# 20 ఏళ్లు అధికారంలో ఉండి గుడివాడకు ఏం చేశావ్?.

- అభివృద్ధి పై చర్చకు సిద్ధమా? కొడాలి నానికి యార్లగడ్డ సవాల్.
- రాము చేతిలో 53 వేల ఓట్ల తేడాతో ఓడిపోయావ్.. ఇప్పటి కైనా వాస్తవాలు తెలుసుకో.



**గుడివాడ, పెన్ సత్తా, అక్టోబర్ 06:** గుడివాడలో దశాబ్దాలపాటు అధికారంలో ఉండి ప్రజలకు శాశ్వతంగా గుర్తుండిపోయే అభివృద్ధి పనులు ఏమి చేసావో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని కు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నిలదీశారు. రోడ్లు వేశారా?, డ్రైనేజీలు నిర్మించారా?, కొత్త ఆరోగ్య కేంద్రాలు తీసుకొచ్చారా?, ఆసుపత్రులను అభివృద్ధి చేశారా?, అని ప్రశ్నించారు. వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. నందివాడ మండలం జనార్ధనపురంలో రూ.104.96 కోట్లతో రాష్ట్రం లోని 24 జిల్లాల్లో నిర్మించిన 267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. గుడివాడలో ఆరోగ్య సేవలను విస్తరించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు, అధికారులకు యార్లగడ్డ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో గుడివాడకు ప్రాతినిధ్యం వహించిన వారు దశాబ్దాలపాటు అధికారంలో ఉండి శాశ్వతంగా గుర్తుండిపోయే అభివృద్ధి ఏమి చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. 20 ఏళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ప్రజలకు ఏం చేశారు?, కనీసం రహదారులు, డ్రైనేజీలు, ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల అభివృద్ధి అయినా చేశారా? అని నిలదీశారు. ప్రస్తుత ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. గత ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ కొడాలి నాని పై యార్లగడ్డ తీవ్ర విమర్శలు చేశారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని విర్రవీగడం కాదు, ఆ నాలుగు ఎన్నికల్లో కలిపి వచ్చిన మెజారిటీ ఎంత?, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వెనిగండ్ల రాము ఒక్క ఎన్నికలో సాధించిన మెజారిటీ ఎంత?, ప్రజలు ఎవరిని ఎలా ఆదరించారో ఈ లెక్కలు చెబుతున్నాయి అని అన్నారు. ఎన్ఆర్ఐగా రాజకీయాల్లోకి వచ్చిన రాము తక్కువ సమయం లోనే గుడివాడ ప్రజల విశ్వాసాన్ని పొందారని, భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలను ఎదుర్కొనే బదులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం పైనా యార్లగడ్డ ప్రశ్నలు సంధించారు. ప్రజల్లోకి వెళ్లి ఎన్నికలను ఎదుర్కోవాలి, ప్రజలు ఏ తీర్పు ఇస్తే దాన్ని స్వీకరించాలి. ఎన్నికలకు ఎందుకు భయపడుతున్నారు?, ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే కోర్టుకు వెళ్లారా? అని ప్రశ్నించారు. ప్రజల మధ్య ఉండి పనిచేయాలని, ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలను ఎదుర్కొని వారి తీర్పును స్వీకరించాలని అన్నారు. కొడాలి నాని మాట్లాడే భాష పైనా యార్లగడ్డ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మైకు కనిపిస్తే అరుపులు, కేకలు, బూతులు తప్ప ఏం మాట్లాడతారు?. ఎన్నికల ముందు నాని మాట్లాడే మాటలకు సెన్సార్ ఉంటే ఆయన ప్రసంగంలో వినిపించేది బీప్.. బీప్ మాత్రమే అని వ్యాఖ్యానించారు.

గుడివాడకు ఒక గౌరవం, సంస్కృతి ఉందని, ఎన్టీఆర్ పుట్టిన గడ్డ పై ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి అసభ్య పదజాలంతో మాట్లాడటం గుడివాడకే అవమానమని అన్నారు. ఆయన మాట్లాడే భాష పై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు చీత్కరించుకునే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కొడాలి నాని ఏర్పాటు చేసిన ఎన్టీఆర్--వైఎస్సార్ ట్రస్టు పైనా యార్లగడ్డ ఘాటుగా స్పందించారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన నాయకుడని, అలాంటి ఎన్టీఆర్ పేరును వైఎస్సార్ పేరుతో కలిపి ట్రస్టు ఏర్పాటు చేయడం పై గుడివాడ ప్రజలు ఆలోచించాలని అన్నారు. పార్టీలు మారడం ఎవరి రాజకీయ నిర్ణయ మైనా కావచ్చు. కానీ ఎన్టీఆర్, వైఎస్సార్ పేర్లను కలిపి ట్రస్టు పెట్టి ప్రజలను ఎందుకు మభ్య పెడుతున్నారు?అని ప్రశ్నించారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయిన తర్వాత మరోలా మాట్లాడటం రాజకీయ విశ్వసనీయత కాదని యార్లగడ్డ అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు దగ్గర బీ ఫారం తీసుకున్నారు. ఇప్పుడు అదే చంద్రబాబు నాయుడి ని విమర్శిస్తున్నారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే లక్షణం పశువులకు ఉంటుంది తప్ప మనుషులకు ఉండదు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కల్యాణ్ పై ఇదే తరహాలో విమర్శలు చేసిన నీకు ప్రజలు తగిన సమాధానం చెప్పారని అన్నారు. గతంలో బోండా ఉమా పై చేసిన వ్యాఖ్యలను కూడా యార్లగడ్డ ప్రస్తావించారు. నందమూరి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని కూడా రాజకీయ అవసరాలకు ఉపయోగించుకున్నారని యార్లగడ్డ ఆరోపించారు. హరికృష్ణను నమ్మి ఆయన అభిమానిగా తిరిగి, తర్వాత రాజకీయ ప్రయోజనాల కోసం సంబంధాలను మార్చుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయాల్లో ఎవరితో నైనా స్నేహం ఉండవచ్చని, కానీ అవసరానికి అనుగుణంగా సంబంధాలను మార్చుకోవడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కొడాలి నాని గత వ్యవహారాల పై పలు ఆరోపణలు ఉన్నాయని యార్లగడ్డ పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్, విద్యాసంస్థలు తదితర అంశాల్లో వివాదాలు, ఆరోపణలు ఉన్నాయని, వాటి పై ప్రజలు కూడా ఆలోచించాలని అన్నారు. అయితే ఇప్పుడు మళ్లీ గుడివాడకు వచ్చి రాజకీయాలు చేయడం వెనుక కారణం ఏమిటో ప్రజలు అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికలు వస్తున్నాయని పది రోజుల నుంచి గుడివాడలో కనిపిస్తున్నారు. మధ్యలో రెండేళ్లు ఎందుకు నియోజక వర్గం కు దూరంగా ఉన్నారు?, ఎన్నికలు దగ్గరపడగానే గుడివాడ గుర్తొచ్చిందా? అని యార్లగడ్డ ప్రశ్నించారు. ప్రజల్లో నిరంతరం ఉండి వారి సమస్యల పై పోరాడితేనే ప్రజలు ఆదరిస్తారని, ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజల మధ్యకు రావడం వల్ల ప్రయోజనం ఉండదని అన్నారు. 2014 లో కొడాలి నాని ఎమ్మెల్యేగా గెలవడంలో తన సహకారం కూడా ఉందని యార్లగడ్డ పేర్కొన్నారు. 2014 లో నా సహకారం లేకపోతే ఆయన ఎమ్మెల్యే అయ్యేవారు కాదన్న విషయం గుడివాడలో చాలామందికి తెలుసు. పాము పాలు పోసి పెంచితే కాటేసినట్లు.. సహాయం చేసిన వారినే తర్వాత మోసం చేయడం రాజకీయ దిగజారుడుతనం అని వ్యాఖ్యానించారు.

కృష్ణా జిల్లాకు ప్రత్యేక మైన భాష, సంస్కృతి, గౌరవం ఉన్నాయని యార్లగడ్డ అన్నారు. ఎన్టీఆర్ పుట్టిన నేలపై, ఎన్టీఆర్ తొలిసారిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన గుడివాడ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష కూడా అదే స్థాయి గౌరవాన్ని ప్రతిబింబించాలని చెప్పారు. అసభ్య పదజాలంతో మాట్లాడటం ద్వారా గుడివాడ ప్రతిష్ఠను దెబ్బతీయవద్దని సూచించారు. ఇప్పటి కైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. చంద్రబాబు నాయుడు, లోకేష్ ను రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి విమర్శిస్తే నీ రాజకీయ బతుకు ఏంటో ప్రజలకు తెలుస్తుంది. గతంలో నలుగురైదుగురు కార్యకర్తలు తిరిగినప్పుడు తెలియకపోయినా.. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి నాయకత్వాన్ని విమర్శిస్తే నీకు తగిన సమాధానం కార్యకర్తలే చెబుతారు అని యార్లగడ్డ హెచ్చరించారు. గుడివాడ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. 2005లో తెలుగుదేశం పార్టీ గెలిచిన గుడివాడ మున్సిపాలిటీని మళ్లీ కూటమి గెలుచుకునే దిశగా పనిచేయాలని కోరారు. గుడివాడ అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు కూటమి నాయకులు, కార్యకర్తలు సహకరించాలని సూచించారు. కార్యక్రమానికి తనను ఆహ్వానించిన ఎమ్మెల్యే రాముకు యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు.

# స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయం గంటా.



**మధురవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 06:** స్వామి వివేకానందుని బోధనలను యువత ఆదర్శంగా తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రుషికొండ గాయత్రి విద్యా పరిషత్ లో మంగళవారం జిల్లా యువజనోత్సవాలు 2026 ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువ జనాభా గల భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోందన్నారు. బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ ల మాదిరిగానే దేశంలో జెన్ జీ ప్రాధాన్యం విశేషంగా పెరుగుతుందని పేరొన్నారు. 1982 -85 మధ్యలో ఏయూ లా కాలేజీలో చదువుకున్నప్పుడు కల్చరల్ సెక్రటరీగా చేశానని, అప్పటి యువజనోత్సవాల నిర్వహణను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించడానికి క్రమ శిక్షణ, అంకిత భావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉన్నత స్థానాలకు చేరుకుని పుట్టిన ప్రాంతానికి, తల్లిదండ్రులకు, చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తేవాలన్నారు. ఉత్తమ విద్యా ప్రమాణాలతో నడుస్తున్న గాయత్రి విద్యా సంస్థ మరిన్ని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల కార్యదర్శి సోమరాజు, జిల్లా ఉపాధి కల్పన అధికారి అరుణ, సెట్విన్ సి.ఈ.ఓ. రమ్య, జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులను గంటా అభినందించారు.

# సింహాచలం ఫోటోగ్రాఫర్‌కు 'భారత్ కళా పురస్కార్'.

ఈవో ప్రత్యేక అభినందనలు.

**సింహాచలం, పెన్ సత్తా, అక్టోబర్ 06:** ప్రముఖ పుణ్యక్షేత్ర మైన వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఫోటోగ్రాఫర్ తెంటు శ్రీనివాస్ ప్రతిష్టాత్మక 'భారత్ కళా పురస్కార్-2026'ను దక్కించుకున్నారు. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించిన 'హైదరాబాద్ ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో-2026' వేదికగా ఈ పురస్కారాన్ని అందజేశారు. పీపీఐఎన్, వందే భారత్ ట్రస్ట్, ఫోటోటెక్ ఇండియా, ఎడిట్‌పాయింట్ ఇండియా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ మీడియా విభాగంలో ఆయనను "బెస్ట్ రీల్స్ క్రియేటర్" అవార్డుతో సత్కరించారు. సింహాచలేశుని క్షేత్ర విశేషాలు, ఉత్సవాలు, ఆలయ ఆధ్యాత్మిక సంస్కృతిని వినూత్న మైన, సృజనాత్మక రీల్స్ ద్వారా సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రాచుర్యంలోకి తెచ్చినందుకు ఈ గుర్తింపు దక్కింది. జాతీయ స్థాయిలో పురస్కారం సాధించిన శ్రీనివాస్‌ను మంగళవారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో పిల్లా శ్రీనివాస రావు, పీఆర్వో నాయుడు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# అనంతలో భక్తి శ్రద్ధలతో వరుణ యాగం--వరుణ జపం.

- 1 వ రోడ్డు శివాలయంలో యాగం, సహస్ర ఘటాభిషేకం.
- పాల్గొన్న ఎమ్మెల్సీ రమాదేవి, టీడీపీ నాయకులు.
- వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో కార్యక్రమం.





**అనంతపురం, పెన్ సత్తా, అక్టోబర్ 06:** నగరం లోని మొదటి రోడ్డు లోని కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో వరుణ యాగం -- వరుణ జపం, సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు ఎమ్మెల్సీ రమాదేవి, ఆలయ కమిటీ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి, టీడీపీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో యాగానికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో సంవృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలు ప్రజలు, రైతాంగం బాగుండాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ లోకకల్యాణ యాగాన్ని నిర్వహించారు. అత్యంత వైభవంగా జరిగిన యాగం, వేద మంత్రాలతో ఆలయ ప్రాంతం మొత్తం ఒక ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నేతలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమాదేవి, టీడీపీ నేతలు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వరుణ దేవుని కృపతో జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా సంవృద్ధిగా వర్షాలు కురిసి కరవు కాటకాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. నాగేంద్రుడు, టిడిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో "మిల్లెట్ మార్ట్" క్యాంటీన్ ప్రారంభం.



- జీవీఎంసీ--మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి
- అవకాశాలు కల్పించే దిశగా క్యాంటీన్ ఏర్పాటు.
- ఆరోగ్యకర మైన చిరుధాన్యాలతో తయారుచేసిన టిఫిన్లతో పాటు అరకు కాఫీ అందుబాటు లోకి.
- క్యాంటీన్ అభివృద్ధికి సుమారు రూ.10 లక్షలు వెచ్చించిన జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్.
- జీవీఎంసీకి వచ్చే సందర్శకులు, అధికారులు, ఉద్యోగులకు నాణ్య మైన ఆహార సేవలు అందించడమే లక్ష్యం.
- విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 06:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) ప్రధాన కార్యాలయం లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో జీవీఎంసీ--మెప్మా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ మార్ట్ క్యాంటీన్ ను విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం రాష్ట్రం లోని మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించి స్వావలంబన దిశగా ముందుకు సాగాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగా జీవీఎంసీ--మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా మిల్లెట్ మార్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ ఆరోగ్యకర మైన చిరుధాన్యాలతో తయారుచేసిన టిఫిన్లతో పాటు, ప్రత్యేకంగా అరకు కాఫీని అందుబాటులో ఉంచడం విశేషమన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, ఉద్యోగులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిల్లెట్ మార్ట్ క్యాంటీన్ ను ఆకర్షణీయంగా అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సుమారు రూ.10 లక్షలు వెచ్చించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, అదే విధంగా అధికారులు, ఉద్యోగుల రాకపోకలు అధికంగా ఉంటాయని తెలిపారు. రోజుకు సుమారు 500 మందికి పైగా సందర్శకులు ప్రధాన కార్యాలయానికి వస్తున్న నేపథ్యంలో వారికి నాణ్య మైన, ఆరోగ్యకర మైన ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో జీవీఎంసీ--మెప్మా ఆధ్వర్యంలో మిల్లెట్ మార్ట్ క్యాంటీన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మెప్మా ఆధ్వర్యం లోని విజయదుర్గ స్వయం సహాయక సంఘం సభ్యురాలు కె. వెంకటలక్ష్మికి మిల్లెట్ మార్ట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు కమిషనర్ తెలిపారు. నేటివ్ అరకు కాఫీ ఫ్రాంచైజీ ద్వారా నాణ్య మైన అరకు కాఫీని అందుబాటు లోకి తీసుకువచ్చామని, చిరుధాన్యాలతో తయారుచేసిన టిఫిన్లతో పాటు నాణ్య మైన ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం మిల్లెట్ మార్ట్‌లో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలు, అరకు కాఫీని కమిషనర్ కేతన్ గార్గ్ తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి ఆస్వాదించారు. మిల్లెట్ మార్ట్‌లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, రుచిపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. మిల్లెట్ మార్ట్ ఏర్పాటుకు సహకరించిన జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మిల్లెట్ మార్ట్‌లో మరిన్ని సేవలను అందుబాటు లోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పి.ఎం. సత్యవేణి, డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ, కె. రమేష్, ఈస్ట్ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. లక్ష్మీపతి, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్, జీవీఎంసీ డీఎంసీ విజయకుమారి, పలువురు ఉన్నతాధికారులు, జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలు, శిశువులకు వైద్య సేవలు సకాలంలో అందేలా దృష్టి సారించాలి.





- శిశు మరణాల రేటు తగ్గేలా వైద్యాధికారులు కృషి చేయాలి.
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 06:** గర్భిణులు, బాలింతలు, శిశువులకు వైద్య సేవలు సకాలంలో అందేలా వైద్యాధికారు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, కృష్ణాజిల్లా, గుడివాడ నియోజకవర్గంలో, జనార్ధనపురం నుండి అనకాపల్లి జిల్లాలో నూతన 4 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ వర్చువల్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతబాబు, డిసియంఎస్ చైర్మన్ బాలాజి, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అచ్చుత కుమారి, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నాలుగు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ - విలేజ్ క్లినిక్ భవనాల శిలాఫలకాలను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి విజయ కృష్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను సమర్థవంతంగా వినియోగించు కోవాలని సూచించారు. ముఖ్యంగా పునరుత్పత్తి ఆరోగ్య సేవలను తప్పనిసరిగా మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు అవసర మైన వైద్య సేవలు సకాలంలో అందేలా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో శిశు మరణాల రేటు (ఐఎంఆర్), నవజాత శిశు మరణాల రేటు (ఎన్ఎంఆర్) మరింత తగ్గేలా వైద్యులు, పారామెడికల్ సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే జిల్లాలో ఐఎంఆర్, ఎన్ఎంఆర్ లను తగ్గించేందుకు చేపట్టిన చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో 96 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, వాటిని వేగవంతం చేసి డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలంలో పెదపాడులో 32 లక్షలతో కాజీ పాలెం లలో 32 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్స్ , అదే విధంగా నర్సీపట్నం నియోజకవర్గంలో నర్సీపట్నం మండలంలో ధర్మసాగరం గ్రామంలో 24 లక్షలతో ను, పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల మండలంలో చౌడువాడ గ్రామంలో 26 లక్షలతో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ భవనాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా మరో నాలుగు విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు కావడం సంతోషదాయకమని, ప్రజల వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యం మెరుగుపరుచు కోవాలని అన్నారు. డాక్టర్లు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు మరింతగా అందించాలని కోరారు. త్వరలో మరో 96 విలేజ్ క్లినిక్లు అందుబాటు లోకి రానున్నట్లు తెలిపారు.



## సీఐఐ రీజనల్ సమ్మిట్‌ను సమన్వయంతో విజయవంతం చేయాలి.

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్.



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 06:** గంభీరం లోని ఐఐఎం-విలో బుధవారం జరగనున్న సీఐఐ రీజనల్ సమ్మిట్‌ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. మంగళవారం ఐఐఎంలో సమ్మిట్ కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఏపీఈడీబీ సీఈవో సగిలి షాన్మోహన్, ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ బన్సాల్, జేసీ విద్యాధరి, డీసీపీ మణికంఠ తదితరులతో కలిసి కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించి ప్రధాన వేదిక, సమాంతర సమావేశాలు, ఎగ్జిబిషన్, ఏపీ పెవిలియన్, ప్రతినిధుల రిజిస్ట్రేషన్, పార్కింగ్, వేదికల వద్ద మౌలిక వసతులు, సైన్‌బోర్డులు, ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను చూసిన ఆయన కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. సీఐఐ రీజనల్ సమ్మిట్‌లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ పారిశ్రామిక సంస్థలు, కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొననున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని స్పష్టం చేశారు. సమ్మిట్ ద్వారా ఉత్తరాంధ్రలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పారిశ్రామికాభివృద్ధికి అనుకూలమైన వాతావరణం, మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న వనరులు, వివిధ రంగాల్లో పెట్టుబడులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను పారిశ్రామికవేత్తలకు వివరించేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని సంబంధిత శాఖలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, అప్పగించిన బాధ్యతల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. వివిధ విభాగాల అధికారులు, ఏపీఈడీబీ, పరిశ్రమల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు

హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్గా తులసి నాయుడు





**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 06:** మండలం లోని తాణాం గ్రామం లో హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి తులసి నాయుడు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. అధిక పాలు సరఫరా చేస్తున్నపాడి రైతులకు సన్మానం చేసి, బహుమతులు అందించారు. మొదట బహుమతి పయిల ముత్యాలు, రెండో బహుమతి గొర్ల భూలోకమ్మ, మూడో బహుమతి గొర్రెల నూకరత్నం కి అందించారు. అనంతరం మేనేజర్ పి తులసి నాయుడు మాట్లాడుతూ పాడి రైతులందరకు పాల అభివృద్ధికి మెళుకువుల గురించి పూర్తిగా వివరించడం జరిగింది. రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. హెరిటేజ్ డైరీలో పాలు సరఫరా చేస్తున్న రైతులకు హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరి పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు, అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడును తెలిపారు. అంతే కాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ సదుపాయాలు అందరికీ అందుబాటులో ఉంటాయని తెలిపారు. హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు రైతులందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని, అదే విధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000)లక్షలు, సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు. మన గ్రామంలో హెరిటేజ్ డైరీ రావడం అందరికీ సంతోషంగా ఉందని తెలిపారు. మిగతా డైరీలు కంటే ఎక్కువ రేటు ఇస్తుందని రైతులందరితో చెప్పారు. ఈ కార్యక్రమంలో వేటనరీ అసిస్టెంట్ సిహెచ్. రాము, హెచ్పిఆర్ ఈ రాధా, ఈ జగదీశ్వర రావు, సన్యాసి రావు, బుజ్జి, సత్యవతి మొదలైన రైతులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

## ఇరకాటంలో ఇస్లామాబాద్

పదకొండేళ్లుగా పాకిస్తాన్ ఒకే ప్రశ్నను తప్పించుకుంటూ వచ్చింది: సౌదీ అరేబియా కోసం యుద్ధం చేస్తుందా? 2015 ఏప్రిల్‌లో పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా యెమెన్ విషయంలో తటస్థ వైఖరిని ఎంచుకుంటూనే, సౌదీ భూభాగానికి లేదా పవిత్ర స్థలాలకు ముప్పు వస్తే మద్దతిస్తామని ప్రకటించింది. ఆ సూత్రం ఇంతకాలం నిలబడిందంటే, ఎవరూ దాన్ని పరీక్షించకపోవడమే కారణం. ఇప్పుడు ఆ పరీక్ష మొదలైంది. ఈలోగా పాకిస్తాన్ రెండు రక్షణ ఒప్పందాలు కుదుర్చుకుంది. 2025 సెప్టెంబర్‌లో సౌదీతో కుదిరిన వ్యూహాత్మక పరస్పర రక్షణ ఒప్పందం, ఏ ఒక్క దేశంపై జరిగే దాడినైనా రెండు దేశాలపైనా దాడిగా పరిగణిస్తుంది. ఈ ఏడాది ఆగస్టు 7న టర్కీతో కలిసి సంతకం చేసిన 'మక్కా సంయుక్త రక్షణ ఒప్పందం' ఇదే సూత్రాన్ని మూడు దేశాలకు విస్తరించింది. మరోవైపు, 2022 నాటి యెమెన్ కాల్పుల విరమణ జులైలో కుప్పకూలింది. సౌదీపై నౌకా దిగ్బంధాన్ని ప్రకటించిన హూతీలు, ఆ దేశ ట్యాంకర్లపై, చమురు కేంద్రాలపై దాడులు చేశారు. ఈ పరిణామాలపై ఇస్లామాబాద్ స్పందన ఇప్పటివరకూ ఆచితూచి సాగింది. సెప్టెంబర్ 10న హూతీలపై సైనిక చర్య ప్రస్తావనే లేదని విదేశాంగ శాఖ చెప్పగా, వారం తర్వాత సైన్యం ప్రతినిధి దౌత్యపరంగానే కాక "భౌతికంగా" కూడా రియాద్ పక్షాన నిలుస్తామన్నారు. అక్టోబర్ 2న కార్ప్స్ కమాండర్లు మక్కా ఒప్పందాన్ని సమర్థిస్తూ హూతీ దాడులను ఖండించారు. ఆ తర్వాత పరిణామాలు మరింత వేగంగా సాగాయి. అక్టోబర్ 5న రియాద్‌లో అత్యవసరంగా సమావేశమైన మక్కా కూటమి వ్యూహాత్మక రాజకీయ, రక్షణ కమిటీ, సామూహిక రక్షణ చర్యలను అమల్లోకి తెచ్చేందుకు, ముందే అంగీకరించిన బలగాలను, సైనిక సామర్థ్యాలను సౌదీకి త్వరగా తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ చర్యలు ఆమోదిత ఏర్పాట్లకు, ప్రతి సభ్యదేశపు జాతీయ చట్టాలకు లోబడే ఉంటాయని ప్రకటన పేర్కొంది. పాక్‌కు చెందిన రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ నౌమాన్ మహమూద్‌ను కూటమి తొలి ప్రధాన కార్యదర్శిగా మూడేళ్లకు నియమించారు.

ఇది పాక్‌కు నిజంగానే ఇరకాటమైన పరిస్థితి, ఎందుకంటే "అవును" అన్నా, "కాదు" అన్నా ఖరీదు తక్కువేమీ కాదు. "అవును" అంటే, హూతీల ప్రధాన పోషకుడైన ఇరాన్‌తో ముఖాముఖి తలపడాల్సి వస్తుంది. ఆ దేశంతో పాకిస్తాన్‌కు సుమారు 900 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. ఇస్లామాబాద్ నెలల తరబడి వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య మధ్యవర్తిత్వం నెరపుతోంది, ఇరాన్ వెలుపల అత్యధిక షియా జనాభా ఉన్న దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. ఇస్లామాబాద్ వేదికగా కుదిరిన జూన్ 17నాటి ఒప్పంద పత్రం తర్వాత, ఇరుపక్షాల మధ్య సంధానకర్తగా తన పాత్రను పాక్ కాపాడుకోవాలనుకుంటోంది; ఇరాన్‌తో వైరం ఆ పాత్రనే ప్రమాదంలో పడేస్తుంది. భారత సరిహద్దు, తాలిబాన్ పాలిత ఆఫ్ఘనిస్తాన్ మధ్య సైన్యం ఇప్పటికే సాగిలబడి ఉంది, ఇమ్రాన్ ఖాన్ పార్టీ పీటీఐ ఇస్లామాబాద్‌పై నిర్వహిస్తున్న ర్యాలీ దేశీయ రాజకీయాలు ఏమాత్రం ప్రశాంతంగా లేవని చాటుతోంది. కార్ప్స్ కమాండర్లు మే 9 తరహా అల్లర్లపట్ల ఇప్పటికే హెచ్చరించారు కూడా. సౌదీ పక్షాన యుద్ధంలోకి దిగితే, పాక్ లోపలి మతపరమైన చీలిక రేఖలు మరింత లోతవుతాయన్న భయం అర్థం చేసుకోదగినదే. పాకిస్తాన్‌లో సున్నీ, షియా వర్గాల మధ్య గతంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, ఒక పొరుగు మిత్రదేశంతో కలిసి ఒక మతపరమైన శిబిరం తరఫున యుద్ధం చేస్తున్నారన్న భావన వ్యాపిస్తే, తిరిగి తలెత్తే అవకాశాన్ని విస్మరించలేం. "కాదు" అనడం కూడా చౌక కాదు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పాక్ సైనికులు, యుద్ధ విమానాలు కింగ్ అబ్దులాజీజ్ ఎయిర్ బేస్‌లో ఉన్నారని, రియాద్‌లోని కూటమి సచివాలయానికి పాకిస్తానే నాయకత్వం వహిస్తోందని ఈ వ్యాసం సూచిస్తోంది. 2015లో పాక్ నిరాకరించినప్పుడే సౌదీతో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రెండు ఒప్పందాలు, గట్టి హామీల తర్వాత వెనక్కి తగ్గడం దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ నష్టాన్ని తెస్తుంది. సౌదీ ఆర్థిక సాయం, అక్కడ పనిచేసే లక్షలాది పాక్ కార్మికులు పంపే డబ్బు, ఇంధన సరఫరాలు –ఇవన్నీ ఈ సంబంధంపైనే ఆధారపడి ఉన్నాయి.

ఈ సంకటం నుంచి బయటపడే మార్గం ఒక స్పష్టమైన తేడాను బహిరంగంగా గీయడమే: సౌదీ అరేబియాను రక్షించడం వేరు, యెమెన్‌లో యుద్ధం చేయడం వేరు. సౌదీ గగనతలాన్ని, స్థావరాలను, పవిత్ర స్థలాలను కాపాడటం ఒక నిబద్ధత అయితే, హూతీల భూభాగంపై దాడి చేయడం మరొకటి. పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కూడా ప్రస్తుతం హూతీలపై పోరాట చర్యల్లో సౌదీ బలగాలు మాత్రమే పాల్గొంటున్నాయని, పాక్, టర్కీ బలగాలు సహాయక పాత్రలో ఉన్నాయని చెప్పడం ఇదే తేడాను ప్రతిబింబిస్తోంది. అయితే దాడులు యెమెన్ నుంచే వస్తున్నందున ఈ రేఖ చాలా త్వరగా చెరిగిపోతుంది. గగనతల రక్షణ నౌకా భద్రతగా మారుతుంది, నౌకా భద్రత ప్రయోగ స్థావరాలపై దాడులుగా మారుతుంది. ఇలాంటి జారుడు మెట్ల మీద జాగ్రత్త అవసరం. 2015లో ఈ ప్రశ్నను తేల్చిన పాక్ పార్లమెంటు, ఏదైనా సైనిక మోహరింపు జరగడానికి ముందు మరోసారి దీన్ని చర్చించాలి. కూటమి ప్రకటన కూడా ప్రతి దేశపు జాతీయ చట్టాలకు లోబడే చర్యలని చెప్పడం ఈ పార్లమెంటరీ ఆమోదానికి ఆస్కారం ఇస్తోంది. ఒప్పందం అమలు వివరాలు గోప్యమని సైన్యం ప్రతినిధి చెప్పినప్పటికీ, దేశాన్ని యుద్ధంలోకి నెట్టగల నిర్ణయాల్లో కనీస పారదర్శకత ప్రజాస్వామ్య అవసరం; బలగాల సంఖ్య, పాత్ర, పరిమితులను పార్లమెంటుకు, ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. అదే సమయంలో, రాజకీయ మార్గాన్ని కూడా పాక్ అనుసరించవచ్చు, హూతీలతో దౌత్యపరంగా సంప్రదింపులు జరపవచ్చు. రియాద్, టెహ్రాన్ రెండింటితోనూ మాట్లాడగలగడం ఇస్లామాబాద్‌కు ఉన్న అరుదైన ఆస్తి. సైనికులను ఖర్చు చేసే ముందు, ఆ ఆస్తిని మధ్యవర్తిత్వం కోసం వినియోగించాలి. ఇదే సమయంలో యెమెన్‌లో సౌదీ మద్దతున్న ప్రభుత్వం హూతీల అధీనంలోని ప్రాంతాలపై భారీ దాడిని ప్రారంభించింది, ఇది పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసే ప్రమాదముంది. ఈ మొత్తం పరిణామం భారత్‌కు కూడా ముఖ్యమైనదే. పాకిస్తాన్ పశ్చిమాసియా సంఘర్షణలో మరింత లోతుగా చిక్కుకుంటే, దాని సైనిక, ఆర్థిక దృష్టి చీలుతుంది, ఇది దక్షిణాసియా భద్రతా సమీకరణాలపై ప్రభావం చూపవచ్చు. చివరికి, ఒప్పందం అంటే శాంతికాలంలో చేసుకునే వాగ్దానం. తదుపరి క్షిపణి పడకముందే, ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడానికి ఏమి చెల్లించడానికి సిద్ధంగా ఉందో పాకిస్తాన్ నిర్ణయించుకోవాలి!

## పనికొచ్చే పలుకు



## కెరీర్ అంటే స్ప్రింట్ కాదు ఎండ్యూరెన్స్ రన్!

"ఇన్‌స్టాలో ఓ అబ్బాయి 24 ఏళ్లకే స్టార్టప్ ఫౌండర్, నేనేమో ఇంకా జూనియర్ పొజిషన్‌లో ఉన్నాను." ఇలాంటి ఆలోచన మనసులో ఎప్పుడైనా మెదిలిందా? ఎవరో మూడు నెలల్లో ప్రమోషన్ తెచ్చుకున్నారని, ఇంకెవరో ఒక్క రీల్‌తో ఓవర్‌నైట్ సెలబ్రిటీ అయ్యారని చూసి, "నా కెరీర్ ఎందుకింత స్లోగా ఉంది?" అనుకుంటాం. కానీ అసలు నిజమేంటంటే, కెరీర్ అనేది పరుగు పందెం కాదు, అదొక మారథాన్. వేగం కాదు, నిలకడే గెలుపును నిర్ణయిస్తుంది.

మ్యూచువల్ ఫండ్స్ గురించి విన్నారా? ఎస్ఐపీ అంటే నెలనెలా చిన్న మొత్తం పెట్టుబడి పెట్టడం. మొదటి ఏడాది ఫలితం పెద్దగా కనిపించదు, రెండో ఏడాదీ అంతంతమాత్రమే. కానీ పదేళ్ల తర్వాత చూస్తే, కాంపౌండింగ్ మ్యాజిక్ మొదలవుతుంది. మీ కెరీర్ కూడా అంతే. ప్రతిరోజూ మీరు నేర్చుకునే కొత్త స్కిల్, ప్రతి ప్రాజెక్ట్‌లో పడే శ్రమ, ప్రతి సవాలు నుంచి మీరు తెచ్చుకునే పాఠం –ఇవన్నీ మీ "కెరీర్ పోర్ట్‌ఫోలియో"లో చిన్న చిన్న డిపాజిట్లు. తక్షణ రిటర్న్స్ ఉండవు, కానీ సమయం గడిచే కొద్దీ పెట్టుబడి ఊహించనంత పెద్దదవుతుంది. మీరు ఎంత ఎక్కువ సమయం, శ్రమ పెట్టుబడిగా పెడితే, రిటర్న్స్ అంత గొప్పగా ఉంటాయి.

చాలామంది కెరీర్ ఆరంభంలో ఒక తప్పు చేస్తారు: "ముందు నాకు ఏం కావాలో క్లారిటీ వస్తే, తర్వాత పనిలోకి దిగుతాను" అనుకుంటారు. కానీ నిజానికి క్లారిటీ ఆలోచనల నుంచి రాదు, అనుభవం నుంచి వస్తుంది. ఒక ఉద్యోగంలో ఏడాది పనిచేస్తేనే, మీకు ఏ పని నచ్చుతుందో, ఏది కాదో తెలుస్తుంది. ఒక కొత్త స్కిల్ నేర్చుకుంటూ ఉంటేనే, మీ బలాలు ఏమిటో బయటపడతాయి. ఇది ఒక జీపీఎస్ లాంటిది. మీరు కదలడం మొదలుపెట్టకపోతే, అది మీకు సరైన దారి చూపించలేదు. కదులుతూ ఉంటేనే, "ఇటు తిరగండి, అటు వెళ్లండి" అని మార్గదర్శనం ఇస్తుంది. అలాగే, ఎంత ఎక్కువ శ్రమ పెడితే, మీ లక్ష్యాలపై స్పష్టత అంతగా పెరుగుతుంది.

ఇన్‌స్టాగ్రామ్ మోటివేషనల్ కోట్స్ చదివితే ఆత్మవిశ్వాసం రాదు. అది ఎలా వస్తుందంటే, మీరు ఒక కష్టమైన పనిని పూర్తి చేసినప్పుడు, "అరే, ఇది కూడా చేయగలిగాను" అనే అనుభూతి నుంచి. ప్రతి చిన్న విజయం, మీపై మీకు నమ్మకాన్ని పెంచే ఒక ఇటుకలాంటిది. ఆ ఇటుకలు పేరుకుపోయే కొద్దీ, మీరు కొత్త సవాళ్లకు భయపడరు. ఇంటర్వ్యూల్లో, మీటింగ్స్‌లో, కొత్త ప్రాజెక్టుల్లో మీరు ఇచ్చే ఆత్మవిశ్వాసం, మీ ప్రతిభ కంటే మీ శ్రమ చరిత్ర నుంచే పుడుతుంది.

"అతనికి లక్ ఉంది, అందుకే మంచి ఛాన్స్ దొరికింది" అని అంటుంటాం. కానీ గమనించండి –అవకాశాలు సాధారణంగా ఎక్కువ కాలంగా శ్రమిస్తున్నవాళ్లనే వెతుక్కుంటూ వస్తాయి. ఎందుకంటే, మీరు ఎంత ఎక్కువకాలం, ఎంత నాణ్యంగా పనిచేస్తే, అంతమందికి మీ పని కనిపిస్తుంది, అంతమందికి మీరు గుర్తుంటారు. ఒక మంచి మేనేజర్, ఒక సహోద్యోగి, ఒక క్లయింట్ –వీళ్లంతా మీ గురించి ఇతరులకు చెబుతారు. ఇదే "నెట్‌వర్కింగ్ ఎఫెక్ట్". ఇందుకే దీర్ఘకాలం పెట్టుబడి పెట్టేవాళ్లకు అవకాశాలు సహజంగా లభిస్తాయి.

చివరిగా ఒక మాట

కెరీర్ ఒక్క రాత్రిలో నిర్మించేది కాదు, అది ఇటుక ఇటుకగా కట్టే భవనం. మీరు ఎంత సమయం, శ్రమ ఇందులో పెట్టుబడిగా పెడితే, ఆ భవనం అంత బలంగా, ఎత్తుగా ఉంటుంది. కాబట్టి ఇవాళ మీరు పెట్టే ప్రతి చిన్న ప్రయత్నాన్ని తక్కువగా చూడకండి. అది ఇప్పుడు కనిపించకపోవచ్చు, కానీ రాబోయే సంవత్సరాల్లో అదే మీకు స్పష్టతను, ఆత్మవిశ్వాసాన్ని, కొత్త అవకాశాలను తెచ్చిపెట్టే పునాదిగా మారుతుంది. పరుగు ఆపకండి, ఎందుకంటే ఈ మారథాన్‌లో గెలిచేది వేగంగా పరుగెత్తేవాడు కాదు, ఆపకుండా పరుగెత్తేవాడు!

# పతకాలు తగ్గాయి.. ప్రశ్నలు పెరిగాయి!

ఒలింపిక్స్ ఆతిథ్యం కలలు కంటున్న భారత్‌కు, ఐచీ–నగోయా ఆసియా క్రీడలు ఒక కఠినమైన అద్దం చూపించాయి. హాంగ్జౌలో 106 పతకాలు సాధించిన దేశం, ఈసారి 85తో సరిపెట్టుకుంది, వంద పతకాల లక్ష్యం అందలేదు. స్వర్ణాలు 28నుంచి 21కి పడిపోయాయి. చివరి రెండు రోజుల్లో వచ్చిన 11 స్వర్ణాలే పరువు కాపాడాయి. క్రికెట్, కబడ్డీ, హాకీ జట్లు మెరిశాయి, కానీ ఈత, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్‌వంటి వ్యక్తిగత క్రీడల్లో భారత్ ఎక్కడా కనిపించలేదు. ఒక్క ఈతలోనే చైనా 54 పతకాలు గెలిచింది, మనం ఆ పోటీ దరిదాపుల్లోకి కూడా రాలేకపోయాం. వెలుగులూ లేకపోలేదు –17 ఏళ్ల విలుకత్తె కుంకుమ్ మొహద్ నుంచి 44 ఏళ్ల తర్వాత స్వర్ణం గెలిచిన మహిళా హాకీ జట్టు వరకు. కానీ పునాది బలపడకుండా ఒలింపిక్ బిడ్ వేస్తే, ఆ కల అంతర్జాతీయ ఇబ్బందిగా మారవచ్చు!



2036 ఒలింపిక్ క్రీడల ఆతిథ్యాన్ని ఆశిస్తున్న భారత్‌కు, ఐచీ–నగోయా ఆసియా క్రీడలు ఒక కఠినమైన వాస్తవ పరీక్షగా మారాయి. గత హాంగ్జౌ క్రీడల్లో 650కి పైగా క్రీడాకారుల బృందంతో 106 పతకాలు సాధించిన భారత్, ఈసారి దాదాపు 500మంది అథ్లెట్లతో 85 పతకాలకే పరిమితమైంది. మొత్తం 21 స్వర్ణ, 27 రజత, 37 కాంస్య పతకాలతో నాలుగో స్థానంలో నిలిచినా, ఈ సంఖ్య అంతర్గతంగా అంచనా వేసుకున్న వంద పతకాల లక్ష్యానికి తగ్గింది. అథ్లెట్ల సన్నద్ధత కోసం వందల కోట్ల ప్రజాధనం ఖర్చు చేసిన నేపథ్యంలో, దీనిపై లోతైన సమీక్ష తప్పదు. స్వర్ణాల సంఖ్య హాంగ్జౌలోని 28 నుంచి ఏడు తగ్గి 21కి చేరింది. చివరి రెండు రోజుల్లో విలుకాండ్రు, బాక్సర్లు, మల్లయోధులు, హాకీ, క్రికెట్ క్రీడాకారుల ప్రదర్శనతో 11 స్వర్ణాలు రావడంతోనే ఈ మాత్రం గౌరవం దక్కింది. చివరి రోజు ఒక్కటే తొమ్మిది పతకాలు, వాటిలో ఐదు స్వర్ణాలు వచ్చాయి. ఉజ్బెకిస్తాన్‌తో స్వర్ణాల సంఖ్యలో సమమైనా (ఇద్దరికీ 21), రజత పతకాలు ఎక్కువగా ఉండటంతో భారత్ తన నాలుగో స్థానాన్ని కాపాడుకుంది. ఈ 21 స్వర్ణాల్లో 13 జట్టు క్రీడల నుంచే వచ్చాయి. క్రికెట్, కబడ్డీ, హాకీ క్రీడల్లో భారత జట్లు క్లీన్ స్వీప్ చేశాయి, అంటే పురుషులు, మహిళలు రెండు విభాగాల్లోనూ స్వర్ణాలు గెలిచాయి. ఇదంతా ఒక కఠినమైన వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది: బహుళ క్రీడా పోటీల్లో విజయాన్ని నిర్ణయించే, అత్యధిక పతకాలు అందించే వ్యక్తిగత క్రీడలైన అథ్లెటిక్స్, ఈత, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్, సైక్లింగ్ వంటి వాటిలో భారత్ తన స్థాయిని పెంచుకోవాల్సి ఉంది.

ఈ అంతరం ఎంత పెద్దదో అర్థం కావాలంటే చైనాను చూడాలి. మొత్తం 341 పతకాలతో (169 స్వర్ణాలతో సహా) పరుగెత్తిన చైనా, ఈత కొలనులోనే 54 పతకాలు సాధించింది. అథ్లెటిక్స్ మినహా, ఇతర జల క్రీడల్లో భారత్ ఎక్కడా కనిపించలేదు. కేవలం ఒక క్రీడలో చైనా సాధించిన పతకాల సంఖ్య, మన మొత్తం పతకాల సంఖ్యలో మూడింట రెండొంతులకు దగ్గరగా ఉంది. ఒలింపిక్స్‌లో కూడా పతకాల ఆధిక్యం ఈత, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్ వంటి వ్యక్తిగత క్రీడల్లోనే ఉంటుంది కాబట్టి, ఈ లోటు మరింత తీవ్రమైనది. పారిస్ 2024 ఒలింపిక్స్‌లో భారత్ సాధించింది కేవలం ఆరు పతకాలే (ఒక రజతం, ఐదు కాంస్యాలు), అందులో స్వర్ణం లేదు. ఈ నేపథ్యంలో ఆసియా క్రీడల్లో కనిపించిన బలహీనతలు ఒలింపిక్ వేదికపై మరింత పెద్దవిగా కనిపిస్తాయి. అదే సమయంలో కొన్ని సానుకూల అంశాలనూ విస్మరించకూడదు. భారత్ 310 మంది అరంగేట్ర క్రీడాకారులను బరిలోకి దించి, లాస్ ఏంజెలెస్ 2028 ఒలింపిక్స్‌కు ముందు అథ్లెట్లు–పతకాల నిష్పత్తిలో స్వల్ప మెరుగుదల నమోదు చేసింది. పలు చారిత్రక ప్రదర్శనలు ఆనందించదగినవి. 17 ఏళ్ల కొత్త రికర్వ్ విలుకత్తె కుంకుమ్ మొహద్, కొరియా మహిళల ఆధిపత్యాన్ని బద్దలు కొట్టి, విలువిద్య జట్టు ఐదు స్వర్ణాలు గెలవడానికి దోహదపడటం ఒక నిర్ణయాత్మక క్షణం. ట్రాప్ షూటర్ నీరు దండా, గోల్ఫ్ క్రీడాకారిణి ప్రణవి ఉర్స్, మల్లయోధుడు సుజీత్ కల్కల్ ఆకట్టుకున్నారు. పారిస్ ఒలింపిక్స్ రజత విజేత చైనాను ఓడించి, 44 ఏళ్ల తర్వాత స్వర్ణం గెలిచిన భారత మహిళా హాకీ జట్టు ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది.

లవ్లీనా బోర్గోహైన్, అమన్ సెహ్రావత్, మీరాబాయి చాను, విత్యా రామ్‌రాజ్, గుల్వీర్ సింగ్ అంచనాలకు తగ్గట్టుగా రాణించారు. బాక్సర్లు, మల్లయోధులు, గోల్ఫర్లు గుర్తించదగిన మెరుగుదల కనబరిచారు. విలువిద్య, హాకీలో లభించిన ఒలింపిక్ అర్హత స్థానాలు ఉత్సాహాన్ని మరింత పెంచాయి. మహిళలు పురుషులతో సమానంగా పతకాలు సాధించడం, అంటే ఇద్దరూ చెరో 38 పతకాలు అందించడం మరో ప్రోత్సాహకరమైన సంకేతం. అయితే, నాణేనికి మరో వైపు కూడా ఉంది. భారత్‌కు ప్రధాన పతకాల వనరులైన అథ్లెటిక్స్ (24 పతకాలు), షూటింగ్ (15 పతకాలు) కలిపి 2023తో పోలిస్తే 12 పతకాలు తక్కువగా అందించాయి. షట్లర్లు వెనుకబడ్డారు, టెన్నిస్ క్రీడాకారులు 40 ఏళ్ల తర్వాత పతకం లేకుండా తిరిగొచ్చారు. పీవీ సింధు, మను భాకర్ ఆశించినంతగా రాణించలేకపోయారు. ఈ పరిస్థితిని సరిదిద్దుకునేందుకు, అథ్లెట్లకు ఇచ్చే నిధులపై కఠినమైన పరిశీలన, దీర్ఘకాలిక దృష్టితో రూపొందించిన సవరించిన 'ఖేలో ఇండియా' పథకాన్ని సమర్థంగా అమలు చేయడం అత్యవసరం. మొదటిది, ఏ క్రీడకు ఎంత ఖర్చు పెడుతున్నారు, ఆ ఖర్చుకు తగిన ఫలితం వస్తోందా? అన్న లెక్కలు పారదర్శకంగా బహిర్గతం కావాలి. రెండోది, పతకాల సామర్థ్యమున్న వ్యక్తిగత క్రీడలకు చిన్న వయసు నుంచే ప్రతిభాన్వేషణ, శాస్త్రీయ శిక్షణ, అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కల్పించాలి. మూడోది, క్రీడా సంఘాల్లో నిర్వహణ లోపాలు, రాజకీయ జోక్యం తగ్గి, ప్రతిభకే ప్రాధాన్యం దక్కాలి. నాలుగోది, ఈత కొలనులు, అథ్లెటిక్స్ ట్రాకులు, జిమ్నాస్టిక్స్ హాళ్లువంటి మౌలిక వసతులు గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాలకూ చేరాలి. భారత క్రీడా ప్రమాణాలను పెంచకుండా ఒలింపిక్ ఆతిథ్యం కోసం ముందుకెళ్తే, అది అంతర్జాతీయ ఇబ్బందికి ఒక కౌంట్‌డౌన్‌గా మారే ప్రమాదం ఉండకపోదు. ఒలింపిక్స్ ఆతిథ్యం అంటే కేవలం స్టేడియాలు, ఏర్పాట్లు మాత్రమే కాదు, ఆ వేదికపై దేశ క్రీడాకారులు గర్వంగా నిలబడగలగడం కూడా; ఆ రెండూ కలిసినప్పుడే కల సార్థకమవుతుంది! ■



ఒక కుర్రాడు జనవరిలో జిమ్‌లో చేరి, మార్చికల్లా సిక్స్ ప్యాక్ రాలేదని వదిలేశాడు. పక్కనే ఒకాయన రోజూ ఆరేళ్లుగా వాకింగ్ చేస్తున్నాడు, ఇప్పుడు ఆయన ఆరోగ్యం చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. చాలామంది ఏడాదిలో సాధించేది ఎక్కువ ఊహించుకుంటారు, పదేళ్లలో సాధించేది తక్కువ అంచనా వేస్తారు. నిజమైన సంపద రాత్రికి రాత్రే రాదు, అది దశాబ్దాల నిలకడైన క్రమశిక్షణ నుంచే పుడుతుంది. రోజూ వేసే చిన్న అడుగులే చివరికి పెద్ద గమ్యాన్ని చేరుస్తాయి.

-మహాదేవ

## వింతల్లో వింతలు

## ప్రార్థన వేళ 'అతిథి'గా వచ్చిన రకూన్!



న్యూయార్క్‌లోని గ్రీన్‌విచ్‌లో ఉన్న సెయింట్ జోసెఫ్స్ చర్చిలో సెప్టెంబర్ 25న కొవ్వొత్తుల వెలుగులో 'నైట్‌ఫైర్' ప్రార్థన జరుగుతోంది. ఇంతలో ఒక రకూన్ ఎంచక్కా మెట్లెక్కి, ముందు తలుపు తోసుకుని లోపలికి వచ్చేసింది! హాల్‌లో దాన్ని చూసిన ఫాదర్ జోనా టెల్లర్ మర్యాదగా "బయటకు వెళ్లు నాయనా" అని చెప్పగా, అది కిందకు దిగి 6వ అవెన్యూలో పరుగందుకుంది. "సిటీలో వీటిని ఎప్పుడూ చూడలేదు!" అని ఒక బాటసారి ఆశ్చర్యపోయాడు. సరిగ్గా సెయింట్ ఫ్రాన్సిస్ పండుగ, జంతువులకు ఆశీర్వాదం ఇచ్చే వేడుకకు వారం ముందే ఈ 'భక్తుడు' రావడం విశేషం!

## టీ20ల్లో తొలి శతకంతో రెచ్చిపోయిన అయ్యర్..

# అదిరిన టీమిండియా బోణీ..!

భారత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(102 నాటౌట్) తొలి టీ20 శతకంతో రెచ్చిపోయాడు. వెస్టిండీస్ బౌలర్లను ఊచకోత కోసిన అయ్యర్.. విధ్వంసక ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. 171 పరుగుల ఛేదనలో పవర్ ప్లేలోనే అభిషేక్ శర్మ(21), సంజూ శాంసన్(11)లు ఔటైనా.. ఇషాన్ కిషన్(37 నాటౌట్) అండతో చెలరేగాడు అయ్యర్. అర్ధ శతకం తర్వాత మరింత ఉతికేసిన అతడు 42 బంతుల్లో వంద కొట్టేశాడు. దాంతో.. ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా సిరీస్‌లో ముందంజ వేసింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో శ్రేయాస్ అయ్యర్(102 నాటౌట్) శివమెత్తాడు. స్వదేశంలో అఫ్గనిస్థాన్‌పై చెలరేగిన అయ్యర్.. ఈసారి వెస్టిండీస్ బౌలర్ల భరతం పట్టాడు. తొలి టీ20లో విండీస్ నిర్దేశించిన 171 పరుగుల ఛేదనలో శుభారంభం దక్కకున్నా నేనున్నాగా అంటూ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయాడు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ అభిషేక్ శర్మ(21)ను రోస్టన్ ఛేజ్ ఔట్ చేయగా.. అకీల్ హొసేన్ ఓవర్లో సంజూ శాంసన్(11) అతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. పవర్ ప్లేలో.. రెండు కీలక వికెట్లు పడిన వేళ ఇషాన్ కిషన్(37 నాటౌట్), కెప్టెన్ అయ్యర్‌లు నిలబడ్డారు. వెస్టిండీస్ స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొన్న అయ్యర్, ఇషాన్ ద్వయం జట్టును గెలిపించే బాధ్యత తీసుకుంది. కాస్త కుదురుకున్నాక వీరిద్దరూ బౌండరీలతో అలరిస్తూ అర్ధ శతకం భాగస్వామ్యం నెలకొల్పగా పది ఓవర్లు స్కోర్ వంద దాటింది. ఆపై అయ్యర్ విధ్వంసం తారాస్థాయికి చేరింది. హోసేన్ ఓవర్లో 6, 4 బాదిన భారత సారథి ఫోర్డె వేసిన 14 ఓవర్లో





మూడు సిక్సర్లు, ఫోర్‌తో విశ్వరూపం చూపించాడు. సెంచరీకి చేరువైన అయ్యర్..లాంగాన్‌లో కళ్లు చెదిరే సిక్సర్‌తో అంతర్జాతీయ టీ20 తొలి వంద నమోదు చేశాడు. ఆ తర్వాత బంతికి అతడు సింగిల్ తీయగా 14.4 ఓవర్లలోనే టీమిండియా జయభేరి మోగించింది. ఎనిమిది వికెట్ల విజయంతో విండీస్‌కు షాకిచ్చిన మెన్ ఇన్ బ్లూ ఐదు టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. టాస్ ఓడిన వెస్టిండీస్‌ను షాయ్ హోప్(52), రూథర్‌ఫోర్డ్(56)లు ఆదుకున్నారు. ధనాధన్ ఆడిన వీరిద్దరూ అర్ధ శతకాలతో మెరిసినా.. విండీస్ 19.1 ఓవర్లకే కుప్పకూలింది. భారత బౌలర్లలో అరంగేట్రం కుర్రాడు నమన్ ధిర్(3-31) రాణించగా.. అక్షర్, కుల్దీప్ తలా రెండేసీ వికెట్లు తీశారు.

## టీమిండియాకు ఓపెనింగ్ తలనొప్పి..

## వైభవ్ కోసం బెంచ్‌పై ఉండేది ఎవరు..?



భారత్‌లో ప్రతిభావంతులైన క్రికెటర్లకు కొదవ లేదు. ఐపీఎల్ పుణ్యమా అని ధనాధన్ ఆటతో టీ20 హీరోలుగా అవతరించిన కుర్రాళ్లు చాలామందే. వీరిలో వైభవ్ సూర్యవంశీ సమ్‌థింగ్ స్పెషల్. అవును.. విధ్వంసక ఆటతో మేటి బౌలర్లకు సైతం దడ పుట్టించే ఈ పదిహేనేళ్ల అబ్బాయి ఇప్పుడు సీనియర్లకు సవాల్ విసురుతున్నాడు. పొట్టి ఫార్మాట్‌లో అతడి కోసం వరల్డ్‌కప్ హీరో సంజూ శాంసన్‌ను సైతం పక్కనపెట్టేసిన దాఖలాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌తో సిరీస్‌లో వైభవ్ నుంచి మళ్లీ సంజూకు పోటీ ఎదురవుతోంది. పదిహేనేళ్ల కుర్రాడైన వైభవ్ సూర్యవంశీ ధనాధన్ క్రికెట్‌తో అలరిస్తుంటే స్టేడియాలకు పోటెత్తుతున్నారు అభిమానులు. అందుకే అతడిని ఆడించేందుకు భారత మేనేజ్‌మెంట్ కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఐర్లాండ్ పర్యటనకు ఎంపికైన వైభవ్‌ను బెంచ్‌మీదే కూర్చోబెట్టినా.. ఇంగ్లండ్‌పై శాంసన్‌ను తొలగించి మనోడికి అవకాశమిచ్చారు. పెద్ద బౌండరీలున్న అక్కడ ఈ చిచ్చరపిడుగు భారీ స్కోర్లు చేయకున్నా తన మార్క్ దూకుడుతో ఆకట్టుకున్నాడు. ఆపై జింబాబ్వే పర్యటనలో రెండు అర్ధ శతకాలతో మెరిశాడు వైభవ్. అయితే.. అఫ్గనిస్థాన్‌పై మాత్రం అతడికి ఛాన్స్ రాలేదు. దాంతో, ప్రతిభావంతుడైన వైభవ్‌ను ఎందుకు ఆడిస్తలేరు? అని మాజీలు కోచ్ గంభీర్, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో.. మంగళవారం వెస్టిండీస్‌తో టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు.. వైభవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పొట్టి క్రికెట్‌లో ఇప్పటికే నిరూపించుకున్న అభిషేక్ శర్మకు ఓపెనర్‌గా చోటు ఖాయమవ్వగా.. ఎటొచ్చి సంజూనే బలి అవుతున్నాడు. చిన్న వయస్కుడైన వైభవ్‌కు ఇంకా సమయం ఉందని, అతడు చూసి, గమనించి, నిరీక్షించి ఆటను మరింతగా చదవాలని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సూచించాడు. కోచ్ గంభీర్ సైతం.. టాలెంట్ ఉన్నాసరే కొన్నిసార్లు అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు అని వైభవ్‌ను ఉద్దేశించి అన్నాడు. దాంతో.. విండీస్‌పై ఈ టీనేజ్ సంచలనం బరిలోకి దిగుతాడా? లేదా? అనేది ఆసక్తి రేపుతోంది. ఇప్పటివరకూ ఎనిమిది టీ20ల్లో రెండు అర్ధ శతకాలతో వైభవ్ 246 పరుగులు సాధించాడు. 186.36 స్ట్రయిక్ రేటు నమోదు చేసిన అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్.. 81.

## స్పోర్ట్స్

### మహిళా క్రికెట్‌లో మంధాన శకం..

### స్వదేశంలోనే తొలి సవాల్..!



భారత మహిళల క్రికెట్‌లో నవశకం మొదలైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో ఆమె స్థానంలో ఓపెనర్ స్మృతి మంధాన నాయకిగా ఎంపికైంది. స్వదేశంలో జింబాబ్వేతో వైట్‌బాల్ సిరీస్‌కు మంధానను సారథిగా ఎంపిక చేశారు సెలెక్టర్లు. వన్డేలతో పాటు టీ20లకు కెప్టెన్‌గా ఆమెను ప్రకటిస్తూ పటిష్టమైన స్క్వాడ్‌ను వెల్లడించారు. దాంతో.. ఈ సిరీస్ ముందు వరకూ వైస్ కెప్టెన్‌గా కొనసాగిన మంధాన ఇకపై పూర్తి స్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. మహిళా క్రికెట్‌లో స్మృతి మంధాన శకం షురూ అయింది. వెటరన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వారసురాలిగా స్మృతి మంధాన కెప్టెన్సీ చేపట్టింది. ఆసియా క్రీడల్లో వరసగా రెండో స్వర్ణం అందించిన హర్మన్.. స్వచ్ఛందంగా నాయకి పాత్రను వదులుకోగా ఆమె స్థానంలో మంధాన ఎంపికైంది. మంగళవారం జింబాబ్వే సిరీస్‌కు స్క్వాడ్‌ను ప్రకటించిన సెలెక్టర్లు ఈ ఓపెనర్‌ను సారథిగా అనౌన్స్ చేశారు. సీనియర్ దీప్తి శర్మకు వన్డే వైస్ కెప్టెన్‌గా.. ఓపెనర్ షఫాలీ వర్మకు టీ20 వైస్ కెప్టెన్‌గా అవకాశమిచ్చారు. ఇకపై ప్లేయర్‌గానే కొనసాగనున్న హర్మన్‌ప్రీత్ వన్డే, టీ20 స్క్వాడ్లలోనూ చోటు దక్కించుకుంది. అక్టోబర్ 16 నుంచి భారత్, జింబాబ్వే మధ్య పొట్టి సిరీస్ జరుగనుంది.

**భారత వన్డే స్క్వాడ్:** స్మృతి మంధాన(కెప్టెన్), షఫాలీ వర్మ, ప్రతికా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, హర్లీన్ డియోల్, తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ(వైస్ కెప్టెన్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), రీచా ఘోష్(వికెట్ కీపర్), వైష్ణవి శర్మ, నందిని శర్మ, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, రేణుకా ఠాకూర్.

**భారత టీ20 స్క్వాడ్:** స్మృతి మంధాన(కెప్టెన్), షఫాలీ వర్మ(వైస్ కెప్టెన్), నికీ ప్రసాద్, హర్మన్‌ప్రీత్ కౌర్, అనుష్క శర్మ, రీచా ఘోష్(వికెట్ కీపర్), జి.కమలిని(వికెట్ కీపర్), దీప్తి శర్మ, ప్రేమా రావత్, నందిని శర్మ, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, మిన్ను మణి, జింతిమణి కలిత.

## మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ తో డ్రాగన్ ఎక్కడికో!







యంగ్ టైగర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం -డ్రాగన్- పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే విజువల్ వండర్స్, ఎమోషనల్ డెప్త్, గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ ఎపిసోడ్స్ అదిరిపోతాయి. తాజాగా -డ్రాగన్- విషయంలో నీల్ అంతకంటే రెట్టింపు స్థాయిలో యాక్షన్ ప్లాన్ చేసినట్లు వినిపిస్తోంది. ఈ సినిమా కేవలం యాక్షన్ ఎంటర్‌టైనర్‌లా కాకుండా హాలీవుడ్ స్థాయి సాంకేతిక విలువలతో విజువల్ విందుగా మలచడానికి నీల్ అండ్ టీమ్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రత్యేకంగా డిజైన్ చేసిన మూడు ప్రధాన యాక్షన్ బ్లాక్స్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయట. జైలు నేపథ్యంతో వచ్చే జైల్ పార్కర్ ఫైట్, అత్యంత ఉత్కంఠభరితంగా సాగే 'జిటిసి కాళీమాత దగ్గర వచ్చే ఫైట్', రోమాలు నిక్కబొడుచుకునేలా చేసే 'బ్లడ్ ఫైట్ ఎపిసోడ్స్' ప్రేక్షకులకు అసలైన సినిమాటిక్ కిక్‌ను ఇవ్వబోతున్నాయంటున్నారు. ఇది సాధారణ ఫైట్లలా కాకుండా ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌కు బలమైన భావోద్వేగ నేపథ్యం ఉండేలా ప్రశాంత్ నీల్ సీన్స్ సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. ఈ మూడు భారీ యాక్షన్ బ్లాక్‌లు సినిమా రన్‌టైమ్‌లో కీలక మలుపులుగా నిలుస్తాయట. కథను పరుగులు పెట్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సమాచారం. సినిమాలో వచ్చే మొదటి ప్రధాన యాక్షన్ బ్లాక్ అయిన జైల్ పార్కర్ ఫైట్ గురించి ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. అత్యంత క్లిష్టమైన సెట్టింగుల మధ్య, భారీ హంగులతో తెరకెక్కించిన ఈ ఫైట్ సీక్వెన్స్ సినిమాలో హైలైట్‌గా నిలవనుంది. ఎన్టీఆర్ స్క్రీన్ ప్రెజెన్స్, ఆయన బాడీ లాంగ్వేజ్‌కు తగినట్లుగా ప్రశాంత్ నీల్ ఈ ఫైట్‌ను అత్యంత సహజంగా డిజైన్ చేశారట. ఈ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్ చూపించే ఇంటెన్సిటీ, యాక్షన్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను సీట్లలో కదలకుండా కట్టిపడేయడం ఖాయమని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రెండో కీలక ఘట్టమైన -జిటిసి కాళీమాత దగ్గర వచ్చే ఫైట్- ఈ చిత్రంలోనే అత్యంత శక్తివంతమైన ఎపిసోడ్‌గా నిలవబోతోందిట. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్, ఆర్ట్ డిపార్ట్‌మెంట్ సృష్టించిన మ్యాజిక్ కలగలిపి ఈ ఫైట్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లనున్నాయంటున్నారు. కాళీమాత ప్రాంగణం నేపథ్యంలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్ మాస్ అండ్ రౌద్ర రూపం ప్రేక్షకులకు పూనకాలు తెప్పించడం పక్కా అంటున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ ఎలివేషన్స్, కెమెరా యాంగిల్స్ ఈ ఫైట్‌ను మరో స్థాయికి చేర్చనున్నాయి. థియేటర్లలో ఈ సీన్ వచ్చే సమయంలో ఫ్యాన్స్ ఇచ్చే రెస్పాన్స్ ఊహకందనట్లు ఉంటుందంటున్నారు. ఈ చిత్రంలోని మూడు ప్రధాన యాక్షన్ బ్లాక్స్‌లో అత్యంత క్రూరమైన, భావోద్వేగంతో కూడినదిగా చెబుతున్న -బ్లడ్ ఫైట్ ఎపిసోడ్- సినిమాకే అసలైన హైలైట్‌గా నిలవనుంది. కథను క్లైమాక్స్ మలుపు వైపు తిప్పే ఈ ఘట్టంలో యాక్షన్ పోరాటంలా కాకుండా ఒక సర్వైవల్ వార్ లా సాగుతుందిట. ప్రశాంత్ నీల్ తనదైన శైలిలో రక్తపుటేరులు పారేలా ప్రతి ఫ్రేమ్‌లోనూ ఇంటెన్సిటీ మిస్ కాకుండా ఎపిసోడ్‌ను డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటన ఈ ఫైట్‌కు ప్రాణం పోస్తుందని, వెండితెరపై ఈ విజువల్ వండర్ చూస్తున్నప్పుడు ప్రేక్షకులు మైమరచిపోవడం ఖాయమనే మాట బలంగా వినిపిస్తోంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com